304242

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO



ఉదయం *** విజయవాడ గురువారం 8-2-1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 299, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

చర్చలకు రమ్మని ఆంధ్ర నాయకులకు ప్రధాని పిలుపు

ప్రజల వ్యవహారం పరిష్కారానికి దౌర్జన్యం మార్గం కాదని హితవు: కాల్పుల్లో మృతుల కుటుంబాలకు శ్రీమతి గాంధి సానుభూతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఢిల్లీ వచ్చి చర్చలు జరపవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఆంధ్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సంబంధించిన వ్యవహారాలను పరిష్కరించడానికి దౌర్జన్య చర్యలు, మార్గం కాదని ఆమె పేర్కొన్నారు.

నాయకులు దవుర్జన్యాన్ని కోరుతున్నారని తాను చెప్పడం లేదని, కాని ఇతరులు ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా ఉపయోగించుకొంటున్నారని ఆమె అన్నారు.

దవుర్జన్య చర్యలు జరగడం, వాటిని ఎవరూ ఖండించక పోవడం తనకు ఆందోళన కల్గిస్తున్నదని ఆమె చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్‌కు బయల్దేరి వెళ్లేముందు విలేఖరులతో మాట్లాడుతూ "కోర్కె అనేది ఎలాంటిదయినా కానివ్వండి కాని జాతీయ ఆస్తులకు అంటే రైల్వే ఆస్తులు మొదలైన వాటికి జరుగుతున్న అపార నష్టాన్ని ఖండించడానికి ప్రతిపక్షాలకు చెందిన వారు ఆగురుకు మా సొంత మనుషులయిన వారు కొంతమంది ఏ ఒక్కరూ ముందుకు రాలేదు" అని చెప్పారు.

ఏమి జరుగుతుందనే విషయం అటుంచి, ఈ మధ్యకాలం ఆ ప్రాంతానికి దీర్ఘకాలికమయిన దని ఆమె పేర్కొన్నారు.

"ఆ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి. ఈ దవుర్జన్యచర్యల వల్ల ఆ ప్రాంత ప్రజలకు హాని కలుగుతోంది. అందుచేత ఈ సంగతి గురించి అన్ని వర్గాలు, పార్టీలు దీర్ఘంగా ఆలోచించ గలవని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను" అని ఆమె అన్నారు.

"దవుర్జన్యం ఉన్నచోట మరణాలు ఉంటాయి. అమాయకులు ప్రాణాలు కోల్పోవడం చాలా విచారించవలసిన విషయం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియ జేస్తున్నాను" అని ఆమె చెప్పారు.

సమస్యను పరిష్కరించడానికి దవుర్జన్యం మార్గం కాదని ఆ సమస్యతో సంబంధం ఉన్న ప్రజలు గుర్తించాలి. వీధుల్లో సమస్యలు పరిష్కారంకావు ఈ పద్ధతిలో ఏదయిన ప్రయత్నాలు చేయడం ఏ పార్టీకి, ఏ రాష్ట్రానికి మంచిదికాదు" అని ఆమె హెచ్చరించారు.

ప్రజలకు సంబంధించిన ఏ వ్యవహారాన్ని అయినా చర్చించవలసి ఉన్నదని, ఎవరితో నయినా చర్చించడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధమేనని ఆమె ప్రకటించారు.

—:o:—



రాష్ట్ర విభజన అనివార్యం: సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఆంధ్ర, తెలంగాణాలను వేర్పాటు చేయడం తప్ప ఇప్పుడు మార్గాంతరం లేనట్లుగా కనిపిస్తున్నదని లోక్‌సభ మాజీ సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

వ్యక్తిగతంగా తాను సమైక్య రాష్ట్రం కొనసాగాలనే కోరుతున్నానని సమైక్యరాష్ట్రం కోసం తాను ఎంతో కృషి చేశానని, కాని ఇప్పుడు ఆంధ్ర తెలంగాణాల ప్రజలు వేర్పాటు కోరుతున్నారని ఆయన చెప్పారు.

ఆంధ్రులు రాష్ట్ర రాజధాని నగరానికి ద్వితీయశ్రేణి పౌరులుగా వెళ్లటం వల్ల వారు సహజంగానే వేర్పాటు కోరుతున్నారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్‌నగరాన్ని స్వేచ్ఛామండలంగా ప్రకటించాలన్న ప్రతిపాదన గురించి మీ అభిప్రాయం ఏమిటి అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ ఈ ప్రతిపాదన ఆంధ్ర ప్రజలకు సంతృప్తి కలిగిస్తుందనడంలో తనకు సందేహం కలదని ఇది చాలా పాతవాదమేనని అన్నారు.

ప్రధానమంత్రి ఈ ప్రతిపాదనను రెండు మాసాల క్రితం తీసుకువచ్చినట్లయితే బహుశా అప్పుడు తాను కూడా కృషి చేయడానికి అవకాశం వుండి వుండేదని ఆంధ్ర ప్రాంతంలో ప్రజావెల్లువ, ఉద్రిక్తత నెలకొన్నందున రాష్ట్రాన్ని విభజించడం అనివార్యమని ఆయన అన్నారు.

రాష్ట్రవిభజన పై ప్రజల అభిప్రాయాన్ని గురించి భారత ప్రభుత్వానికి మీవంటి నాయకులు చెప్పడం ఉచితం కదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా 'ఈ విషయాన్ని గురించి వారికి తెలియదని మీరు అనుకుంటున్నారా? అని ఎదురు ప్రశ్నించారు.

ఇప్పటికైనా ఆంధ్ర, తెలంగాణాల నాయకులు కలసి కూర్చుని చర్చిస్తే సంతృప్తికరమైన పరిష్కారం సాధించవచ్చునని తాను గట్టిగా నమ్ముతున్నానన్నారు.

ఆంధ్రప్రదేశ్, అస్సామ్, మరి కొన్ని రాష్ట్రాలు నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం వంటి మౌలికమైన సమస్యలను ఎదుర్కొంటున్నవని శ్రీ రెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించినా నిరుద్యోగం ఆర్థిక సంక్షోభం కొనసాగుతవని సాధారణంగా మిగులు ధాన్యాలు లభించే ఆంధ్రలో కూడా మరి కొద్ది మాసాలలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంతంలో ఉద్యమంలో భాగంగా దవుర్జన్య కాండ కొనసాగదాన్ని ఆయన ఖండించారు.

దవుర్జన్య చర్యలంటే నాకు గిట్టదు. మనం ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్నప్పటికీ దాన్ని కోరే పద్ధతి కూడా వుంది. ఉద్యమాన్ని ఆపమని నేను అనడం లేదు. కాని అన్ని రకాల దవుర్జన్య చర్యలకు స్వస్తి చెప్పాలి. దవుర్జన్యకాండ ద్వారా రాష్ట్రం వస్తుందని నేను భావించను. ఆంధ్రలో ఉద్యమానికి ప్రజలే నాయకత్వం వహిస్తున్నారు. నాయకులు కాదు" అని ఆయన అన్నారు.

దేశంలో ఆర్థిక రంగం అధ్వాన్న రూపం దాల్చుతున్నదని ఈ నాడు రూపాయి విలువ 40 పైసలకు తగి పోయిందని ఒకటి రెండేళ్లలో పరిస్థితి మెరుగు పడక పోతే దేశవ్యాప్తంగానే అశాంతి బయలుదేరగలదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

రాష్ట్రపతి జోక్యం కోరుతూ రక్తంతో విద్యార్థిని లేఖ

కర్నూలు, ఫిబ్రవరి 7: స్థానిక ప్రభుత్వ స్త్రీలకళాశాల విద్యార్థిని సంఘం అధ్యక్షురాలు కుమారి సువర్ణ తమ రక్తంతో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక లేఖ వ్రాస్తూ ప్రత్యేకాంధ్రకోర్కె విషయమై ఆయన వెంటనే జోక్యం చేసుకొనాలని కోరారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతుగా సమ్మె చేస్తున్న ఎన్. జి. వో.లు, విద్యార్థుల పరిస్థితి గురించి కుమారి సువర్ణ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా కోసం నిరాహారదీక్షలు ప్రారంభం

30 లక్షల మంది పాల్గొన్నట్టు డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7: తెలంగాణా నాయకుడు డాక్టర్ మంత్రి చెన్నారెడ్డి, తెలంగాణా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు కొందరు, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం ఉద్దేశించిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమ కార్యక్రమంలో భాగంగా నేడిచ్చట 24 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు.

ప్రత్యేక తెలంగాణారాష్ట్ర సాధనకు తొలి దశగా ఉద్దేశించిన ఎనిమిది రోజుల కార్యక్రమంలో తొలి రోజు నిరాహారదీక్షలు జరగాలి దీని ప్రకారం నేడిచ్చట సుమారు 300 మంది నిరాహారదీక్షలు ప్రారంభించారు. వారిలో శ్రీయుతులు మల్లిఖార్జున్, రాజా రామేశ్వరరావు (లోక్‌సభ సభ్యులు) కె. వి. కేశవులు, ఎన్. వెంకటరామారెడ్డి (శాసన సభ్యులు) డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య (బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గ సభ్యులు) ప్రభృతులు వున్నారు.

నగర మధ్య భాగంలోని కీలకమైన క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటైన ఆలీకాటేజీవద్దకు డాక్టర్ చెన్నారెడ్డి నిరాహారదీక్ష ప్రారంభించ దానికి ఉదయం 7 గంటలకు రావడంతోనే అక్కడ చేరిన పెక్కు మంది ఘనంగా స్వాగతమిచ్చారు. పుష్పమాలలు సమర్పించారు.

డాక్టర్ చెన్నారెడ్డి విలేఖరులతో మాటాడుతూ తెలంగాణా మొత్తం మీద నేటి తొలి రోజు కార్యక్రమమైన నిరాహారదీక్షలలో స్త్రీలు— పురుషులు— యువకులు దాదాపు 30 లక్షల మంది పాల్గొంటారన్నారు. 1969 జనవరిలో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఈ విధంగా తిరిగి పునరుద్ధరింపబడినదన్నారు.

ఆంధ్రసేన ఆఫీసుపై కమ్యూనిస్టుల దాడి

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 7: జగ్గయ్యపేటలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 100 మంది నిన్న మధ్యాహ్నం ఆంధ్రసేన కార్యాలయంపై దాడి జరిపి ధ్వంసం చేశారని ఆంధ్రసేన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5న ప్రారంభింపబడిన వైద్య శిబిరాన్ని, దానిలోని 5 వేల రూపాయిల మందులను పగిలి చర్‌ను రోడ్డుమీద పారేసి పెట్రోలుపోసి తగులబెట్టారని కూడా ఆంధ్రసేన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీసులు లూటీదహనకాండను దాడివిమాలి కూడా [illegible] కార్య తీసుకొనలేదని ఆంధ్ర సేన విమర్శించింది.

శ్రీ బి. వి. ప్రకటన

ప్రతిపక్షాల వేర్పాటు నాయకులతో సహా ఢిల్లీలో రౌండ్‌టేబుల్ సభ జరగాలి

ప్రత్యేక రాష్ట్రం మినహా మరే ఏర్పాటు ప్రజలను తృప్తిపరచదని వివరణ

కర్నూలు, ఫిబ్రవరి 7: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం గురించిన చర్చలకుగాను ప్రతిపక్షాలతో సహా వేర్పాటు వాదులైన అందరు నాయకులతోను ఢిల్లీలో రవుండు టేబిల్ సభ జరగాలని ఆంధ్రోద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిచ్చట నొక్కి వక్కాణించారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు మినహా మరేది ఆంధ్ర ప్రాంతం ప్రజలను సంతృప్తి పరచదని స్పష్టం చేశారు.

చర్చలకు సంసిద్ధత

అనంతపురం, ఫిబ్రవరి 7: ప్రత్యేకఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు గురించి మాత్రమే ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితోను, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితోను మాట్లాడడానికి తాను ఢిల్లీ వెళ్ళగలనని మాజీ ఉపముఖ్యమంత్రి ప్రత్యేకాంధ్ర ఉద్యమం నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గత రాత్రి ఇక్కడ స్పష్టం చేశారు.

చర్చలకోసం ఢిల్లీ రావలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ(ప్రధాని) ఆంతరంగిక కార్యదర్శిచేత తనకు పోస్ట్ చేయించిన మాట నిజమేనని శ్రీ సుబ్బారెడ్డి ధృవపరిచారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ప్రజా ఉద్యమమని, దేవతలు కూడా దానిని నిలువరించలేరని ఆయన ప్రకటించారు.

త్యాగాలవల్ల, క్రమశిక్షణవల్ల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించబడడం ఖాయమని ఆయన ఇక్కడ జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగసభలో చెప్పారు.

దవుర్జన్య చర్యలలోను, ఆస్తుల విధ్వంసంలోను పాల్గొనవలదని ఉద్యమంలోని యువకులకు విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాంటి చర్యలు ఉద్యమాన్ని దెబ్బతీస్తాయని ఆయన అన్నారు.

ఆంధ్రులకు కేంద్రం నుంచి రాయితీలు పొందడం గురించి లేదా ప్రత్యేకఆంధ్రరాష్ట్రం రాజధాని సమస్య గురించి ఎవరైనా మాట్లాడితే ఆ మాటలను ఖాతరు చేయవలదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సత్ఫలితాలను సాధించగలసంస్థ కాంగ్రెస్ ఒక్కటేనని ఇప్పటికయినా ప్రధాన మంత్రి ఆంధ్రలో కాంగ్రెస్‌కు బలుకుబడిని కోల్పోవడం ద్వారా తన నాయకత్వాన్ని బలహీనపరచుకోరని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ బి. వి. ఢిల్లీ ప్రయాణం సంగతి

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ఆంధ్రోద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఢిల్లీ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని, ఢిల్లీ వెళ్లే విషయమై కర్నూలులో ఆయన సహచర మాజీ—మంత్రులు జరిపిన చర్చలకు సంబంధించిన సమాచారం ఏదీ ఇంతవరకు అందలేదు. (పి. టి. ఐ)

"ఏన్నారా ఈ విషాద గాథ?"

మూడు మాసాలుగా ఆంధ్రదేశంలో జరిగే ప్రజా ఉద్యమం మీరెరిగినదే! — దానిని దుండగుల ప్రజా విద్రోహుల చర్యగా చిత్రించి అణచడానికి కేంద్ర ప్రభుత్వం మిలిటరీ సి. ఆర్. పి. దళాలను ప్రయోగిస్తున్న సంగతి కూడా మీ అందరికీ తెలిసినదే! కాని, యదార్థంగా అక్కడ జరిగే దారుణ హింసాకాండలో ఏదోవంతు కూడా పత్రికల కివ్వకుండా, అణాణాలే ద్వారా ప్రకారం కాకుండా ప్రభుత్వం అణచివేసు న్నది.

ముల్కీ నిబంధనలవల్ల ఆంధ్రులకు జరిగే అన్యాయాలను అర్థం చేసుకోకుండా, ప్రజా ప్రతినిధులతో సంప్రదించకుండా, కొందరికి దర్శనమయినా యివ్వకుండా శ్రీమతి ఇందిరా గాంధీ ఢిల్లీలో కూచుని తన చుట్టూ వున్నవారి మాట లమీదనే ఆధారపడుతున్నది. ఆంధ్రదేశపు గడ్డమీద కాలు పెట్టగల నాయకుడు ఒక్కణ్ణీ పంపకుండా, తనూ రాకుండా కేవలం మంకుపట్టుతో ఆంధ్రభూమిని కన్నీటిలో, నెత్తుటిలో ముంచివేసు న్నది!

ఇంతకీ 'ముల్కీ' నిబంధన అంటె ఏమిటి? ముల్కీ అనగా స్థానికుడు అని అర్థం. "మాజీ హైదరాబాద్ సంస్థానంలో (ఇనుటి తెలంగాణా) కనీసం పదిహేను సంవత్సరాలపాటు నివాసం చేసిన వారికి మా తరపు అక్కడ ఉద్యోగాలు చేసుకునే అర్హత ఉంటుంది" అని 55 నంబర్ క్రితం ఆనాటి నిజాం యీ నిబంధనలు ప్రవేశపెట్టాడు. కాని రోజులు మారినై! చరిత్రే మారింది. అయినా యీనాటి సోషలిస్టు వ్యవస్థలో మాజీ సంస్థానాధీశ్వరుల రాజభరణాలు కూడా వెల్లవని రద్దు చేసిన శ్రీమతి ఇందిరా గాంధీ — ఈ బూజు పట్టిన ముల్కీ నిబంధనలు మా తరం అమలుపరచాలని పట్టుపడుతున్నది. ఇవి అమలు జరిగితే ఆంధ్రప్రాంతంలోని ప్రజలకు తమ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌లోగాని, తెలంగాణా జిల్లాలలోగాని ఉద్యోగం చేసుకునే అర్హత ఉండదు; చదువుకోడానికి అవకాశం ఉండదు. ఇది ప్రజాసామ్యానికీ, ప్రాథమిక హక్కులకూ విరుద్ధం గనుక యీ ముల్కీ నిబంధనలు రద్దయినా నేయండి, లేదా సమగ్రంగా రాష్ట్రాన్ని రెండుగా విభజించండి అని ఆంధ్రులు కోరుతున్నారు. ఈనాడు తెలంగాణా ప్రజలు కూడా రాష్ట్ర విభజననే కోరుతున్నారు. ఇది నేరమా? దేశద్రోహమా?

ఆంధ్రలో పర్యటించిన వారికే యీనాటి వాస్తవ పరిస్థితులు అర్థం కాగలవు. లక్షలాది ఉద్యోగులు, విద్యార్థులు, వేలాదులు, డాక్టర్లు, లాయర్లు, కార్మికులు, కర్షకులు, మరీ తరగతి మహిళలు, వృద్ధులు, బాలబాలికలు నిశ్చందంగా పాల్గొంటున్న యీ ఉద్యమాన్ని "వీధర్ సార్థవరులు, గూండాలు నడిపించే అరాచక చర్య"గా ప్రభుత్వం చిత్రించడం నింత ఘోరం!

ఒకనాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఎంతో సామరస్యంగా ఆంధ్రులు విడిపోయారు ఈ నాటికీ కూడా లక్షలాది తెలుగువారు ఇంకా తమిళనాడులో స్థిరపడిపోయారు ప్రభుత్వ, వ్యాపార, సినీ, వాణిజ్య, పారిశ్రామిక, కళా రంగాలలో ఎంతో ఉన్నత స్థానాలలో ఉన్నారు వారు తెలుగువారని చెపితే తప్ప తెలియనంతగా తమిళ సోదరులు వారిని తమలో కలుపుకున్నారు. అలాగే ఆంధ్ర తెలంగాణా సోదరులు విడిపోయినా వీరితో సామరస్యంలో ఒక తరం బిడ్డలా బ్రతుకుతూ పురోభివృద్ధి చెందగల పదవకాశం ఉన్నది. ఆ అవకాశాన్ని కేంద్ర నాయకత్వం నష్టపోయినా నాల కోసం అరోధిస్తున్నది.

ఆత్మ గౌరవం కోసం, సాంఘిక న్యాయం కోసం భావిపరాల క్షేమంకోసం వీరోచితంగా పోరాడుతున్న ఆంధ్ర ప్రజలను తుపాకీ గుండ్లకు బలిచేసే కేంద్ర ప్రభుత్వ రాక్షసత్వాన్ని దేశ ప్రజలందరూ ఖండించాలి. కేవలం మానవతా దృష్టి తోనయినా బాధితులయిన ఆంధ్రులకు సహాయ సానుభూతులను అందజేయాలి

తమిళనాడులోని ఆంధ్రులూ, తమిళ సోదరులూ తృణమో, పణమో, ఇవ్వడం ఒక సానుభూతి మాటయినా అందజేస్తే, ఆంధ్ర ప్రజలకు ఎంతో బలం వస్తుంది; వారి ఉద్యమానికి కొత్త జీవం వస్తుంది.

కాబట్టి—తమిళనాడు పౌరులందరూ యీ సందర్భంలో తాము సంకలించిన ఏ సహాయమైనా మాకు అందజేసి, దాని బాధితులైన ఆంధ్ర సోదరులకు అందిస్తామని మనవి చేస్తున్నాం. ఈ మానవతా దృక్పథాన్ని అందరూ ఆకళింపుచేసి, ఆదరింపమని సవినయంగా ప్రార్థిస్తున్నాం.

ఇట్లు,

తెలుగు సినీ పరిశ్రమ మానవతా నిధి సమితి.

గమనిక: విరాళాలు పంపేవారు బాస్కెట్ పెట్టెద్వారాగాని, మనీయార్డరుద్వారాగాని "తెలుగు సినీ పరిశ్రమ మానవతా నిధి" పేర, "వాహినీ స్టూడియోస్ పదవపళ్లి, మద్రాసు-600026" చిరునామాకు పంప ప్రార్థన.

వాపారస్తులకు విజ్ఞప్తి

ది విజయవాడ బ్రాస్, అల్యూమినియం అండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ-1.

ఆంధ్రోద్యమం సందర్భంగా ప్రభుత్వం వ్యాపారస్తులను కూడా అరెస్టు చేయడం ప్రారంభించింది. ప్రత్యేకమంగా మా సంఘ కార్యవర్గ సభ్యులు, యువ వర్తక ప్రముఖులు, ఆంధ్ర ప్రజావాహిని అధ్యక్షులు, విజయవాడ పట్టణ కార్యాచరణ సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ తల్లం పాంబశివరావు గారిని, 6—2—73 తేదీన అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు. ఇది వర్తకలోకమునకంతకూ ఆందోళనకరమయిన విషయం. కనుక యీ చర్యకు నిరసనగా 8—2—73 గురువారంనాడు విజయవాడలోని బ్రాస్, అల్యూమినియం అండ్ స్టెయిన్‌లెస్ స్టీలు వ్యాపారస్తులంతా తమ షాపులు మూసివేసి హర్తాల్ జరపాలని మా విజ్ఞప్తి.

ఇట్లు,

వక్కలగడ్డ విష్ణురావు (ఉపాధ్యక్షులు)

సొలంగురశెట్టి వెంకటేశ్వరరావు (కార్యదర్శి)

కొత్తమి సు సత్యనారాయణ (సంయుక్త కార్యదర్శి)

గెడ్డా మల్లిఖార్జునరావు (కోశాధికారి)

సింగరేణి బొగ్గు

తమిళనాడుకు సప్లయి బంద్

ఆంధ్రలో రైళ్లు నడవని కారణం

మద్రాసు, ఫిబ్రవరి 7: ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన కారణంగా, రైళ్లలో సింగరేణినుంచి తమిళనాడుకు చేరవలసిన 10,000 టన్నుల బొగ్గు సప్లయి నిలిచిపోయిందని, ఈ కారణాన కూడా తమిళనాడులో విద్యుత్ కొరత ఏర్పడిందని విద్యుత్‌మంత్రి శ్రీ ఎ. పి. రామన్ తమిళనాడు శాసనసభలో ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో రైళ్ల రాకపోకలు బంద్ అయినందున సముద్రం మీద నౌకల ద్వారా బొగ్గు సప్లయి ఈ నెల 18 నుంచి ప్రారంభం కాగలదన్నారు. తమిళనాడులోని ధర్మల్‌పవర్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును బెంగాల్ నుంచి రప్పించడానికి మూడు నౌకలను అద్దెకు తీసుకున్నట్లుగా కూడా ఆయన ప్రకటించారు. ఒక్కొక్క నౌకలో ఏడువేల టన్నులు చొప్పున బొగ్గు రాగలదన్నారు. తమిళనాడులో విద్యుత్ కొరత మరి నాలుగు నెలలవరకు వుంటుందని కూడా వివరించారు.

ప్రతిభన

ది అభ్యుదయ ఫైనాన్స్ కార్పొరేషన్ H.O. వీరాల B.O. విజయవాడ 8—2—73 జరిగిన డ్రా ఫలితములు 4.163 బుద్ధుర్లపూడి వెంకటేశ్వర్లు, కామేపల్లి. Rs. 5 గోపవరపు లీలాకుమారి వీరంకులాకు. Rs. 34. పెండ్ల సుబ్బారావు కొలకలూరు. Rs. 188 కొలుకులు వెంకటసుబ్బయ్య గురవాజి Rs. 192 బుదిరుంపోబులరెడ్డి, కందులాపురం. (సం.) మాకల సుబ్బారావు, గుంటూరు వెంకటేశ్వర్లు, మేనేజింగ్ పార్టనర్సు.

జ్యోతిషము

బాలాంజనేయ ప్రశ్న

12 నెలల జాతకము రు. 2/— ప్రశ్నలు 3. రు. 2/— మి. పి. పి. చార్జి అదనము. పూర్తి పేరు, సమాధానమయిన్సు, జాబు వ్రాసిన తేది, స్థలము తెలిసిన చాలును. హామూన్ జ్యోతిషాలయము, 2వ లైను, నల్లూరి వారితోట, పోస్టు నెం. 21406 గుంటూరు—2

శ్రీ ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్,
(ఒరిస్సా ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
జయపూరు సౌత్ డివిజన్, పి. బి. నెం. 19, ఎం. కె. రోడ్,
జైపూరు, కోరాపుట్ జిల్లా (ఒరిస్సా)
వేలం అమ్మకము

మా రాయగడ, మతిలి, మల్కన్‌గిరి, బలిమెల, మదితిసామిల్లు, బోయిపరిగూడా సా మిల్లు, మరియు జైపూరు సేల్సు డిపోలందు టేకు మరియు సహజ తుంగల్లు, మరియు టేకు, బిజ, మరియు సాల్ కోత సైజులు తేది 10—2—1973 నాడు వేలములో అమ్మబడును. ఇతర వివరములకు యీ క్రింది సంతకందారునితో సంప్రదించండి.

ఎ. త్రిపాఠి,
డివిజనల్ మేనేజరు,
ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్,
జైపూర్ సౌత్ డివిజన్, జైపూరు.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు వారి కార్యాలయం,
హైదరాబాదు.
C.No. VIII/10/59/72 (cus) Dt. 17-1-1973
నోటీసు

కస్టమ్స్ నిబంధనలకు వ్యతిరిక్తముగా యున్నటువంటి ఈ క్రింద తెలిపిన వస్తువులు అను కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజు, హెడ్‌క్వార్టర్స్, ప్రివెంటివ్ యూనిట్, హైదరాబాద్ వారు స్వాధీన పర్చుకున్నట్లు యింటిమూలముగా తెలియపరచడమైనది.

క్ర.సం.	స్వాధీన పర్చుకున్న స్థలము	స్వాధీనం చేసుకున్న తేది	కస్టమైనర్ పేరు/ కస్టమైని పేరు	వస్తువుల వివరము	పరిమాణము.
1.	బాంబే— ఆంధ్ర ట్రాన్స్‌పోర్టు, టోలి హౌక్, హైదరాబాద్ ఎల్.ఆర్.నెం. 5105 తేది 2.10.72	9. 10. 72	సునీల్ ట్రేడర్స్ 78, షేక్ మెమన్ వీధి, బొంబాయి.3/ ఆశోక్‌కుమార్ పాపట్ లాల్, మెయిన్‌రోడ్, విజయనగరం	టెగోపిప్లింట్స్ జర్మనీ తయారీ 10కేజీలు ఇండియన్ గూడ్స్ కైలాస్ బ్రదర్స్ 50 పెట్టెలు బాల్కంపౌడర్ 7డబ్బాలు కర్ట్‌బుట్స్ 216 గ్రోసులు

విదేశములకు చెందినటువంటి పై తెలిపిన వస్తువులు కస్టమ్స్ అక్టు సెక్షన్ 11 క్రింద నిబంధనలకును, అందుకే చదువబడు 1947 ఇంపోర్టు అండ్, ఎక్స్‌పోర్టు కంట్రోల్ అక్టు సెక్షన్ 3(2) కు అనుగుణంగా లేనందున 1962 కస్టమ్స్ అక్టు సెక్షన్ 111 (ఎ) క్రింద స్వాధీన పర్చుకొన తగియున్నవి.

పై తెలిపిన నిషేధములకు చెందినటువంటి వస్తువులు కస్టమ్స్ అక్టు సెక్షన్ 11 (బి) క్రింద నిషేధింపబడి కస్టమ్స్ అక్టు 111 (ఏ) క్రిందను మరియు సెక్షన్ 11 (ఎన్) క్రిందను జరుగుచుండగా లేనందువల్ల కూడా స్వాధీన పర్చుకొనతగియున్నవి.

పై వస్తువుల క్లెయిముదారులపై 1962 కస్టమ్స్ అక్టు 112 (బి) క్రింద అభియోగము విధించుటకు అవకాశమున్నది.

పై తెలిపిన భారతదేశ వస్తువులు విదేశీ వస్తువులను దాచేయుటకుగాను ఉపయోగించ బడినందునవీనిని కూడా 1962 కస్టమ్స్ అక్టు సెక్షన్ 119 క్రింద స్వాధీనపర్చుకొనుటకు వీలున్నది.

కావున పై తెలియపర్చిన వస్తువుల స్వంతదారులు ఎవరైననూ, పై తెలిపినటువంటి వస్తువులను ఎందులకు స్వాధీనపర్చుకొనరాదు? మరియు వారిపై కస్టమ్స్ అక్టు నేరక్రింద తగిన శిక్ష ఎందులకు తీసుకొనరాదు అనుటకు తగిన సంజాయిషీని ఈ నోటీసు ప్రకటించిన 10 రోజులలోగా అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ (టెక్నికల్), సి. ఎల్. ఎస్. బిల్డింగ్స్ కాంపల్లి స్టేషన్‌రోడ్ హైదరాబాద్—1 వారికి దాఖలు చేయ కోరబడుచున్నారు.

క్లెయిము దారుడు ఎవరూ కూడా నిర్ణీత సమయములోగా ముందుకు రానిచో సదరు వస్తువులు నిషేధించి, చట్టప్రకారము వానిని బహిరంగ వేలములో విక్రయించదరు.

(సం.) ఎల్. ఆర్. మిత్రన్,
అసిస్టెంట్ కలెక్టర్ (టెక్నికల్).

ఆంధ్ర—532 (135) 72

భారత ప్రభుత్వము
బాబా అటామిక్ రిసర్చ్ సెంటర్
(SHAR ప్రాజెక్టు)
(6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35, హాడోస్ రోడ్, మద్రాసు—600006,
టెండరు నోటీసు
నెం. SHAR/PE/75/72—73 తేది 22—1—73

SHAR ప్రాజెక్టు, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద యీ క్రింద వివరించబడిన పనులు చేయుటకుగాను ఆ తరహా పనులలోనికి సామర్థ్యం పొందిన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు ఇండియా గవర్నమెంటు తరఫున కోరబడుచున్నవి.

క్రమ సం.	వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు డిపాజిటు సొమ్ము	టెండరు డాకుమెంట్ల ఖరీదు
	శ్రీహరికోట ధ్వీపంలో 2.5 మీటర్ల వెడల్పు గలిగి, జీపు నడుపగల్గిన పి. డి. రోడ్‌ను 5 కి. మీ. రేడియస్ పెరిఫెరల్ లైను పొడుగునా (అపెక్సుకు దక్షిణమున) 3.5 మీటర్ల రోడ్డుగా వెడల్పుచేయుట. పూర్తి గ్రౌట్ మెకాడంతో నల్లకప్పు చేయుట మరియు యిరువైపుల 1 మీటరు వెడల్పు బెర్మ్సు, మరియు రివెట్‌మెంటుపనికు లాటరైట్ ముతకరాతిలో డ్రై స్టోనింగు యేర్పాటు చేయుట.	2,07,000	5,175	15/—

షరతులు మరియు టెండరు డాకుమెంట్లను యీ క్రింది సంతకముదారు ఆఫీసు మండియు మరియు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, SHAR ప్రాజెక్టు, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుండియు, పని దినములలో యేనాడైనా ఉ. 10 నుండి సా. 4 గంటలవరకు తేది 7—2—73 నుండి 21—2—73 వరకు పైన తెలుపబడిన నిర్ణీత ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు పెట్టదలచినవారు పై తరహా మరియు ఉన్నతి గల పనులు చేయుటకు తగిన సాంకేతిక మరియు ఆర్థికనైపుణ్యత స్థోమత గలిగియుండునట్లు ఋజువును టెండరు డాకుమెంట్లతో పంపు దరఖాస్తునకు జతపరచవలెను.

సదరు టెండర్లను తేది 23—2—73 న మ. 2—30 గంటలవరకు ప్రాజెక్టు ఇంజనీరు, SHAR ప్రాజెక్టు, 6వ ఫ్లోర్, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారిచే అందుకొనబడి, అదే దినమున సా. 3 గంటలకు వారి ఆఫీసునందు వారిచే హాజరైయున్న టెండరుదార్ల లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును.

టెండరు డాకుమెంట్లయందు వివరించినట్టు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము, టెండరుతో జతపర్చవలెను. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముతో పంపని టెండర్లు నిరాకరింపబడవచ్చును.

ప్రాజెక్ట్ ఇంజనీరు (SHAR)

ఆంధ్రలో ఉద్యమం వల్ల మరి పెక్కు రైళ్లు రద్దు

మద్రాసు, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్‌లో ఆందోళనజరుగుతున్న కారణంగా మద్రాసు—తిరుపతుల మధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశామని దక్షిణరైల్వే నేడిక్కడ ప్రకటించింది.

గూడూరు— రేణిగుంట, పాకాల— ధర్మవరం, బెంగుళూరు— గుంతకల్లుల మధ్య ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దు చేశారు.

మద్రాసు— తిరుపతి రైలు, మద్రాసు—రాయచూరు ప్యాసింజర్లు అర్కోణం వరకు మాత్రమే నడుస్తాయి.

బెంగుళూరు — హుబ్లీ ప్యాసింజర్ రైళ్లు బెంగుళూరు— గుంతకల్లు మధ్య రద్దు అయినవి. తిరుచునాపల్లి— తిరుపతి ప్యాసింజర్ రైళ్లు రేణిగుంట— కాట్పాడి మధ్య రద్దు అయినవి.

ఆంధ్ర ప్రాంతంలో రాత్రి పూట ప్యాసింజర్ రైళ్లను నడపనందువల్ల నేటి సాయంత్రం మద్రాసు చేరవలసిన డాదర్—మద్రాస్ ఎక్స్‌ప్రెస్ కడపలో ఆగిపోయిరేపు ఉదయం బయలుదేరి ఇక్కడకు వస్తుంది.

ఆంధ్రలో ఆందోళన ఫలితంగా రైళ్ల రాకపోకలు మరింతగా దెబ్బతిన్నవని రైల్వే బోర్డుకు తాజాగా అందిన సమాచారం తెలుపుతున్నది.

విజయవాడ — సికింద్రాబాద్ మధ్య గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ప్రయాణాలను నిన్నటి నుంచి రద్దు చేశారు.

సికింద్రాబాద్— విజయవాడ ప్యాసింజరు మధిర వద్ద నిలిచిపోయింది. అది అక్కడనుంచి వెనుదిరిగి పోతుంది.

బెంగుళూరు — సికింద్రాబాద్ ప్యాసింజరు నిన్నటి నుంచి రద్దు అయింది.

ఆంధ్రలో అనేక రైల్వే స్టేషన్లను ఆందోళనకారులు బలవంతంగా మూసివేయించారు.

చౌక ధరల దుకాణాల సంఖ్య పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7: రాష్ట్రంలో చౌక ధర దుకాణాల సంఖ్యను పదివేలకు పెంచడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జంట నగరాల్లో ఈ దుకాణాల సంఖ్య 650కి పెరిగింది.

వివిధ యజమానులు ఈ దుకాణాల్లో గోధుమ చక్కెర, విక్రయించబడతాయని, స్వల్పాదాయ వర్గాల వారికి బియ్యం విక్రయించబడతాయని అధికార ప్రతినిధి ఒకరు నిన్న సాయంత్రం తెలియ జేశారు.

భారత ఆహార వాణిజ్య సంస్థవద్ద నున్న అదనపు నిల్వల నుండి చౌకధర దుకాణాలకు సరఫరా బియ్యం, గోధుమ సరఫరా జరుగుతాయి.

చౌకధర దుకాణాలకు అవసరమైన గోధుమ చక్కెర రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. చౌకధర దుకాణాల ద్వారా సరఫరాచేసే బియ్యాన్ని రాష్ట్రంలోని మిగులు ప్రాంతాల నుండి సేకరిస్తారు. చౌకధర దుకాణాలు వినియోగదారుల బియ్యం అవసరాలను పాక్షికంగా మాత్రమే తీర్చగలిగినందున, తరుగు ప్రాంతాల్లో వినియోగదారులకు బియ్యం విక్రయం చేపడుతుకునేందుకు వర్తకులకు అనుమతి చేసుకొనడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. ప్రభుత్వ పథకంగాను, వాణిజ్య పథకంగాను కూడా బియ్యం రవాణాకొద్ది వారాలుగా దెబ్బతిన్నది.

ఆంధ్ర ప్రాంతంలో అస్తవ్యస్త పరిస్థితులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, ఉద్యోగుల సమ్మె ఫలితంగా బియ్యం సేకరణ కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నది. మామూలు పరిస్థితి ఏర్పడ్డాక, ధాన్యసేకరణ చురుకుగా సాగి ప్రస్తుత అవాంతరాలను అధిగమించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది.

విశాఖలో అరెస్టులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7: కొత్తవలస పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ రీగల నాగేశ్వరరావును, జి. సత్యనారాయణ, వి. రామచంద్రరావును, మరి ఐదుగురిని నిన్న కొత్తవలసలో అరెస్టు చేశారు.

పోలీసులు నిన్న యిక్కడ రిజర్వ్ నిరాహార శిబిరంలో ప్రవేశించి జై ఆంధ్ర పతాకమును లాగి, ముక్కలుగా చించివేశారని శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు చెప్పారు.

పోలీసులు చుట్టుప్రక్కల నిల్చున్న ప్రజలను కూడా విచక్షణారహితంగా కొట్టారని వారు తెలియపర్చారు.

భీమవరంలో నలుగురి అరెస్టు

భీమవరం, ఫిబ్రవరి 7: భీమవరం తాలూకా ఆంధ్ర ప్రజాసమితి కార్యకర్తలైన శ్రీయుతులు కాంగ్రెసు సుబ్బన్న, పాతూరి వెంకట్రాజా, మెడూరి ప్రభాకరరావు, కొల్లానాగేశ్వరరావులను ఈ నెల 5వ తేదీ రాత్రి పోలీసులు అంతరంగిక భద్రతా చట్టం క్రింద ఇక్కడ అరెస్టు చేశారు.

వీరి అరెస్టులకు నిరసనగా వెయ్యి మందితో పెద్ద వూరేగింపు జరిగింది. బలుసుమూడిలో పెద్ద బహిరంగ సభ జరిగింది.

ఆంధ్రులు కోరేది ప్రత్యేక రాష్ట్రమే

హైదరాబాదు ప్రతిపత్తి మార్పు కాదని శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 7: "భారత రెండవ రాజధానిగా హైదరాబాద్‌ను నిర్ణయించటం అన్నది నేడు ఆంధ్రులను వేధిస్తున్న సమస్య కాదు. ఆంధ్రులు కోరుతున్నది నేడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం" అని శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు ఒక ప్రకటనలో స్పష్టంచేశారు ఆయన ప్రకటనలో ఇంకా యిలా ఉన్నది. "హైదరాబాద్‌కు కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు తరలించటం, కొన్ని పార్లమెంటు సమావేశాలు జరపటం అనే విన్నయాలు ఆంధ్రులకే గాక దక్షిణాది రాష్ట్రాల వారందరికి సంతోషకరమైనవే. కాని అదే సమయంలో ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రవాదం విడనాడి ఆలోచనే లేదు. నేడు ఆంధ్రప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం ఎట్టి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారు. కనుక విషయాన్ని పెడత్రోవ పట్టించే ప్రయత్నాలు విజయవాడి అధిక నష్టం జరగకముందే ఆంధ్రరాష్ట్రం ప్రకటించాలని కోరుచున్నాను. సమైక్య రాష్ట్ర పరిధిలోనే పరిష్కారం కనుగొనాలనే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు విశ్వాసాలు కేవలం భ్రమేనని హెచ్చరిక చేస్తున్నాను.

——o:o——

బొంబాయి టెస్టులో భారత్‌చే 448

బొంబాయి, ఫిబ్రవరి 7: భారత, ఎం. సి. సి. క్రికెట్ జట్టుల మధ్య ఇచ్చట జరుగుతున్న టెస్టు పోటీలో నేడు రెండవ రోజు తేనీటి విరామ సమయం తరువాత భారత జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 448 పరుగులకు ఆలవుట్ అయింది. విశ్వనాథ్ 113 పరుగులు చేయటం నేటి ఆటలో విశేషం.

హైదరాబాదులో పోస్టాఫీసువద్ద పికిటింగ్

11 మంది అరెస్టు

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ఇవాళ ఆటోస్‌లోని జనరల్ పోస్టాఫీసు వద్ద పికిటింగ్ చేసిన 11 మంది వాలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో విద్యార్థి సంఘర్ష సమితి వారు కూడా ఉన్నారు.

ఈ వాలంటీర్లు పికిటింగ్ చేయబోయే ముందు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి కిపూలమాలవేశారు. పికింద్రాబాద్‌లో అక్కడ, అక్కడ బస్సులు పైన దారిన పోయే వాహనాలపైన రాళ్లు వేసి పట్టు తెలియ వచ్చింది. పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి గుంపులను చెదరగొట్టారు.

మాజీ మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బోగిరెడ్డి ఆల్వాల్‌లో నిరాహారదీక్ష ప్రారంభించారు.

——o:o——

ఎం. ఆర్. కె. చౌదరి విడుదల: హైకోర్టు చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7: అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయబడిన భద్రాచలం ఆంధ్ర కార్యాచరణసమితి నాయకుడు శ్రీ ఎం. ఆర్. కె. చౌదరిని విడుదల చేయాలని ఉత్తర్వు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వేళ తీర్పు ఇచ్చింది.

——o:o——

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పింఛను మదింపు ప్రాతిపదిక మార్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్ కాగానే, అంతకు పూర్వం సర్వీసులో 36 నెలలు తీసుకున్న వేతనాల సగటును ప్రాతిపదికగా తీసుకుని పింఛను పొందవలసి ఉంది. ఇలా మదింపు చేసే పద్ధతిని మార్చుచేసి, 12 నెలల సగటు తీసుకోవాలని చాలా కాలంగా ఉద్యోగుల సంఘాలు కోరుతూ ఉన్నాయి.

వీరి సూచనను, ఉద్యోగుల సంక్షేమదృష్ట్యా ఆంగీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇక నుంచి రిటైర్ అయిన తేదీకి పూర్వం 12 నెలల సగటు వేతనం ప్రాతిపదికపై పింఛను వెల్లించడం జరుగుతుంది. దీనివల్ల అన్ని తరగతుల ఉద్యోగులకు పింఛను మొత్తం పెరగగల అవకాశాలు ఉన్నాయి.

విమాన ప్రమాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: జమ్ము సమీపంలో నేటి ఉదయం విమానం కూలి ముగ్గురు వైమానికతరగల అధికారులు మృతి చెందారని వేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఈ వైమానికదళపు అధికారులు ముగ్గురూ ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎం.పి.లగూ, ఫ్లయింగ్ ఆఫీసర్ ఎ. ఎస్. ఎస్. రాజావత్, ఫ్లయింగ్ ఆఫీసర్ సి. జె. నరాజీ.

ఎం. ఆర్. కె. చౌదరి విడుదలపై హైకోర్టు చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7: అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయబడిన భద్రాచలం ఆంధ్ర కార్యాచరణసమితి నాయకుడు శ్రీ ఎం. ఆర్. కె. చౌదరిని విడుదల చేయాలని ఉత్తర్వు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వేళ తీర్పు ఇచ్చింది.

——o:o——

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పింఛను మదింపు ప్రాతిపదిక మార్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్ కాగానే, అంతకు పూర్వం సర్వీసులో 36 నెలలు తీసుకున్న వేతనాల సగటును ప్రాతిపదికగా తీసుకుని పింఛను పొందవలసి ఉంది. ఇలా మదింపు చేసే పద్ధతిని మార్చుచేసి, 12 నెలల సగటు తీసుకోవాలని చాలా కాలంగా ఉద్యోగుల సంఘాలు కోరుతూ ఉన్నాయి.

వీరి సూచనను, ఉద్యోగుల సంక్షేమదృష్ట్యా ఆంగీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇక నుంచి రిటైర్ అయిన తేదీకి పూర్వం 12 నెలల సగటు వేతనం ప్రాతిపదికపై పింఛను చెల్లించడం జరుగుతుంది. దీనివల్ల అన్ని తరగతుల ఉద్యోగులకు పింఛను మొత్తం పెరగగల అవకాశాలు ఉన్నాయి.

బందరులో ఎ. సి. టి. ఓ. డి. సి. టి. ఓ. ఆఫీసులు దగ్ధం

బందరు, ఫిబ్రవరి 7: ఇక్కడి చాకిరేవు పాలెంలో ఉన్న అమ్మకం పన్నుల శాఖకు చెందిన ఎ. సి. టి. వో., డి. సి. టి. వో. కార్యాలయాలు ఉన్న భవనం తాలూకు ఉద్యమకారులు బలవంతంగా తెరిచి నేటి ప్రాతఃకాలం వేళలో పెట్రోలుపోసిపుట్టించారు. అనేక రికార్డులు, కొంత ఫర్నిచరు దగ్ధమయినాయి. ఈ కార్యాలయంలో కొద్ది రోజులుగా ఆడిట్ జరుగుతున్నందున రికార్డులు చాలా వరకు బల్లలమీద ఉన్నట్లు అని కూడా ఇందులో దగ్ధమైనాయని చెబుతున్నారు. ఈ కార్యాలయం చుట్టుప్రక్కల కాపరులు ఉండే వారు చాలా మంది ఉన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఎ. వహీద్ తమ సిబ్బందితో సకాలంలో ప్రమాదాన్ని నివారించకుండా అరికట్టారు.

డివిజనల్ విద్యుత్ ఆఫీసు రికార్డులు దగ్ధానికి యత్నం

విజయవాడ ఫిబ్రవరి 7: నేటి మధ్యాహ్నం బందరులోగల ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఆఫీసులో కొన్ని పాతరికార్డులను ఉద్యమకారులు బయటకు తీసుకువచ్చి తగులబెట్టినట్లుగాను తెలుసనే మరికొందరు ఆ మంటలను ఆర్పివేసి పట్టుగాను తెలుస్తున్నది. ఇంకా వివరాలు అందలేదు.

——o:o——

ఆంధ్రసేన షట్సూత్ర కార్యక్రమాన్ని గట్టిగా అమలుకు కృషి

విజయవాడ, ఫిబ్రవరి 7: విజయవాడలో ఫిబ్రవరి 5న ఆంధ్రసేన ప్రకటించిన షట్సూత్ర కార్యక్రమాన్ని సేన సభ్యులు సమధికోత్సాహంతో అమలు చేయగలదనీ, ఫలితాలను సాధించ గలదనీ ఆంధ్ర సేన అధ్యక్షుడు శ్రీ మాదల జానకిరాం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ఆంధ్రసేన రాష్ట్ర కార్యవర్గం పలువురు సంఘ సభ్యులైన శ్రీ ఎం. జి. కృష్ణారెడ్డిని, ఉపాధ్యక్షులు శ్రీ సి. ఏ. వి. రత్నం చౌదరిని శ్రీ వి. అనంతరావును, సంయుక్త కార్యదర్శి శ్రీ లంకబాబును, ప్రకాశంజిల్లా అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావును, నిడమానూరు ఆంధ్ర సేన అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వరరెడ్డిని, తూర్పుగోదావరిజిల్లాకు చెందిన శ్రీ గాదిసుధాకర్, శ్రీ నాళం మనోహరరావులను అరెస్టు చేయటాన్ని నిశితంగా నిరసిస్తున్నారు.

టాక్సు ముద్రలేని సినిమా టికెట్లు

ఏలూరు, ఫిబ్రవరి 7: స్థానిక సినిమా హాలులో సినిమా టిక్కెట్లు కమర్షియల్ టాక్సు ముద్రలేకుండా విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది. రెండు సినిమాహాలుల్లో తెలుసుకొనగా ఎన్.టి.వి. లందరూ పమ్మెలో ఉన్నందున అది అవిధ్యం అని తెలియవస్తున్నది. బాల్కనీ టిక్కెట్లు మాత్రమే మోహరు లేని టిక్కెట్లు యిస్తున్నారని తెలుస్తున్నది.

(స్వ. వి)

——o:o——

శ్రీ జంద్యాల లక్ష్మీకాంతం మృతి

విజయవాడ, ఫిబ్రవరి 7: విజయవాడ గాంధి మున్సిపల్ హైస్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేసి రిటైర్ అయిన శ్రీ జంద్యాల లక్ష్మీకాంతం (పేరు డా. దక్షిణామూర్తిగారి సోదరుడు) 5వ తేదీ రాత్రి మద్రాసులో తిరి కుమారుని నివాస గృహమందు కాలధర్మం చెందారు.

వెంకయ్యనాయుడు అరెస్టు నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 7: విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడును అరెస్టు చేయడాన్ని విద్యార్థి యువజన పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. అచ్యుతరామారావు ఖండించారు.

కాకినాడలో కాగడాల ప్రదర్శన

కాకినాడ, ఫిబ్రవరి 7: కాకినాడలో నిన్న కాగడాలతో ప్రదర్శన జరిగింది. సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన జరిగిన ఈ ప్రదర్శనలో శ్రీ ఎం. ఎస్. సంజీవరావు (ఎం.పి.) పామర్రుకోట సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. సోమరాజు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రరావు, శ్రీ చల్లా సీతారామయ్య, మాంధాత చిట్టెమ్మ (న్యాయవాదులు) జె. ఎస్. ఎస్. అచ్యుతరామయ్య, కె. రామకృష్ణ, డి. వి. బాబా, కె. రామకామేశ్వరరావు (విద్యార్థి నాయకులు) స్త్రీల కళాశాల విద్యార్థినులు, కార్మికులు పాల్గొన్నారు.

సి. ఆర్. పి. దళాలను వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు అయినవారిని విడుదల చేయాలని ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలని వీరు నినాదాలు చేశారు.

వివిధ పిలింపన్సు సంఘాలు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని ఇక్కడి సినిమా థియేటర్లు తమకు ప్రతిరోజు వచ్చే రాబడిలో కొంత భాగాన్ని ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి సహాయం చేయడాన్ని ప్రారంభించాయి.

ఎగ్జిబిటర్ల తరపున శ్రీయుతులు బంగారు శోభనాద్రి, దేవాక సుబ్బారావు, హైదరాంకుమార్‌లు, పిలింపన్సు సంఘాల తరపున శ్రీ డి. వి. ప్రసాదబాబా, శ్రీ గాడి భాస్కుమంతరావు, పార్టుమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. సంజీవరావులు నిన్న ఉదయం స్థానిక ఎన్.జి.వోల సంఘానికి రు. 1000, ఉచిత వైద్యశిబిరానికి రు200, తుపాకిబాబుల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ డి.చిట్టిబాబు, శ్రీ ఎస్. శ్రీరామమూర్తి, శ్రీ మహమ్మద్‌నజరుల్లా, శ్రీ జక్కాది సూర్యప్రకాశరావులకు రు. 50 చొప్పున నగదు, ఒక ఉషా కుట్టు మిషన్‌ను అందజేశారు.

నిర్మాతలు, నటులు తమలో తాము విభేదాలు పెట్టుకోకుండా ఉద్యమానికి వెంటనే సహాయం చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు. నటులు పత్రికలలో ప్రకటనలు చేయడానికి బదులు ఆంధ్రవచ్చి బహిరంగ సభలలో ప్రసంగించాలని కూడా వీరు విజ్ఞప్తి చేశారు.

——o:o——

రామచంద్రపురంలో కాగడాల ఊరేగింపు

రామచంద్రపురం, ఫిబ్రవరి 7: తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రసేన ఆధ్వర్యాన కాగడాల వూరేగింపు జరిగింది. దాదాపు రెండువేల మంది పాల్గొన్నారు. శాసనసభ్యుల కేంద్ర మంత్రులు డాక్టర్ కె. ఎల్. రావు, కె. వి. రఘునాథరెడ్డి రాజీనామా ఇవ్వాలని అన్ని పార్టీలు, సంస్థలు కలిసికట్టుగా కృషిచేయాలని వారు నినాదాలు చేశారు. పట్టణంలో యింత ఉత్సాహంతో యింత పెద్ద వూరేగింపు జరగడం యిదే ప్రథమం.

——o:o——

పశ్చిమ గోదావరిలో ఆస్తుల రక్షణ చర్యలు

ఏలూరు, ఫిబ్రవరి 7: హింసాకాండను అరికట్టడానికి ప్రభుత్వ ప్రముఖులు ఆస్తులను రక్షించడానికి ప్రభుత్వం అదేశాలనుసరించి చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ చెప్పారు.

ప్రభుత్వ తక్షణాల రాకపోకలకు అవరోధం కలిగించడం గాని ఆస్తులను నష్టపరచడం నిర్బంధపెట్టడం వంటి పనులు ఇక నుంచి చేస్తే సహించేది లేదని ఆందోళన కారులను ఆయన హెచ్చరించారు, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

——o:o——

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

భద్రాచలం, ఫిబ్రవరి 7: గత వారం మెట్టగూడెపర్తి ఒక లారీ తిరగబడిపోయిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయారని, మరి కొందరు గాయపడ్డారని ఇక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

మరొక ప్రమాదంలో ఒక ప్యాసింజర్ బస్ డీకొని ఒక వ్యక్తి మరణించాడు, మరి 15 మంది గాయపడ్డారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: బిక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుర్ట్‌వాల్డ్‌హీమ్ బుధవారం ఉదయం ఇక్కడనుంచి ఇస్లామాబాద్ వెళ్లారు.

ఉద్యమకారుల చర్య

ఒంగోలు, గుడివాడ, కురిచేడు రైల్వే స్టేషన్‌లు మూసివేత

విజయవాడ, ఫిబ్రవరి 7: గుడివాడ — మాజెళ్ళ స్టేషన్‌ల మధ్యనగల బ్రిడ్జి స్లీపర్లను ఉద్యమకారులు తగులబెట్టారు. పెదవడ్లపూడి స్టేషన్‌లోని ఒక బియ్యం వాగన్ సీలు వూడదీసి బియ్యం బస్తాలను క్రిందకు దొర్లించి వేశారు. పామర్రుపురం — పంతమూగలూరు మధ్యన ఒక రైలు పట్టాను ఉద్యమకారులు పీకి వేశారు. ఆ రైలు పట్టాకూడా కనుపించడం లేదు.

ఒంగోలు, కురిచేడు

కొత్త రఘురామయ్య దేశద్రోహి: బార్ అసోసియేషన్ కార్యదర్శి విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 7: ఆంధ్రోద్యమం తీవ్ర స్థాయిలో నుండగా కేంద్ర మంత్రి మండలిలో పదవికి అంగీకరించి తన నియోజక వర్గ వోటర్లను, ఆంధ్రప్రజలను మోసగించిన శ్రీ కొత్తరఘురామయ్య దేశ ద్రోహిగా చరిత్రలో పర్కొనబడతారని జెజవాడ బార్ అసోసియేషన్ కార్యదర్శి సమితి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ పేర్కొన్నారు.

క్రొత్త నీళ్లు వచ్చి పాత నీళ్లను కొట్టుకు పోయినట్లుగా ఆయన శ్రీమతి ఇందిరాగాంధిని అవిశ్వ మంత్రివుండలిని తనతోపాటు పతనం చేస్తారని నా నమ్మకం. శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రోద్యమ ద్రోహాన్ని క్రొత్త మంత్రులుగా మంత్రి మండలిలో ప్రవేశపెట్టిన ఒక్క రోజులోనే వారికే గతి పట్టిందో అదే గతి తనకు కూడా పడుతుందని శ్రీమతి గుర్తుంచుకోవాలి. భారత సైన్యాన్నంతనూ ఆంధ్రలో దించివా ఆంధ్రోద్యమ నాయకులుగా పిలువబడే వారినందరిని నిర్బంధించినా శ్రీమతిగాంధి ఫాసిస్టు పద్ధతులు ఫలితాలివ్వవు. అని ఆయన హెచ్చరించారు.

రఘురామయ్యకు సాంఘిక బహిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7: వేర్పాటు కోసరం ఆంధ్ర తెలంగాణాలో తీవ్ర ఉద్యమం సాగుతుంటే వానిని విస్మరించి ఢిల్లీలో కూర్చుని మంత్రి పదవులకై పాట్లు పడిన శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ వెంకటస్వామిలు రాష్ట్రానికి వస్తే వారిని సాంఘికంగా బహిష్కరించాలని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సభ్యు శ్రీ కొమ్మగిరి కృష్ణమోహన్ రావు, తెలంగాణా సంఘర్షణ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీ నారాయణ ఒక ప్రకటనలో ప్రకటించారు.

కేంద్రంతో చర్చలకు ఢిల్లీకి వెళ్లరాదని నిర్ణయించిన కాంగ్రెసు వాయకులను వారు అభినందించారు. తెలంగాణాలో గజిటెడ్ నాన్‌గజిటెడ్ అధికారులంతా ఉద్యమంలో చేరాలని కూడా వారు కోరారు.



కడపకు 5 మైళ్ల దూరములో వున్న శివరామపురం రైల్వేస్టేషను వద్ద ఫిబ్రవరి 1 న పెట్రోలు గూడ్సుకు జరిగిన ఘోరప్రమాదంలో ఇంజనుతో సహా 17 టాంకులు దగ్ధమైన దృశ్యం—ఈ ప్రమాదంలో సుమారు 30 లక్షల రూపాయలు నష్టము జరిగినట్లు రైల్వే అధికారుల అంచనా.

చినగంజాం స్టేషన్ దగ్ధం సంఘటన: 18 మంది అరెస్టు

చీరాల, ఫిబ్రవరి 7: చినగంజాం స్టేషన్ దగ్ధం సంఘటన సందర్భంగా పోలీసులు 18 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఆ 18 మందిని విచారిస్తున్నట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. రామస్వామి తెలియజేశారు.

చినగంజాం స్టేషన్ తగులబెట్టబడినట్లు వార్త అందగానే చీరాలలో ఉన్న గస్తీ రైలు చినగంజాంకు హుటాహుటిన వెళ్లింది. చినగంజాంలో అవుట్ పోస్ట్ తప్ప కానిస్టేబిల్స్ లేరు.

సోడాగ్యాస్‌పై నిషేధం

చీరాలలో చాలా సోడా సిలెండరులను స్రీలుడు పదార్థాలను పట్టివేసినట్లు ఇది ముందు జాగ్రత్తగా జరుపబడినట్లు చీరాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. రామస్వామిచెప్పారు

ఆందోళనకారులుగా అనుమానించబడుతున్న వారిని చేరవేస్తున్న రెండు లారీలు కూడా స్వాధీనం చేసుకున్నారు. చీరాల పట్టణం మొత్తం మ్యూటంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద కేంద్ర రిజర్వు పోలీసు గస్తీని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బాపట్ల

సోడాబుట్టిట అమ్ముటను బాపట్లలో నిషేధిస్తూ తెనాలి సబ్ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వులు జారీ చేశారు. అవి నవంబరు 15వ తేదీ వరకు అమలులో ఉంటాయి.

బాపట్ల తాలూకాలో రైలు పట్టాల పైన గాని స్టేషన్‌లోగాని అయిదుగురు అంతకు మించి వ్యక్తులు సమావేశం కావటాన్ని నిషేధిస్తూ బాపట్ల తాలూకా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు. స్వ. వి.

గుంటూరు; ఫిబ్రవరి 7: నేటి ఉదయం లిబరేటర్స్ అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రాజారావు ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద బాంబు పేలుడు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 7: ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద మొన్న రాత్రి బాంబు పేలుడు సంభవించింది.

ఉర్లాం రైల్వే స్టేషన్ సమీపంలో స్థిపర్లను ఆందోళనకారులు తగులబెట్టారు.

శ్రీకాకుళంలో అరెస్టులు

శ్రీకాకుళం జిల్లా కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ సీమ్మా జగన్నాథం ఆయన రెండవకుమారుడు ప్రభాకరరావును, జిల్లా కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ జి. సోమినాయుడును పోలీసులు ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

జగన్నాథం ఒక ప్రకటన చేస్తూ గత వెల 27 వ తేదీన మధ్యప్రదేశ్ ప్రత్యేక సాయుధ రక్షక భటులు తమ వెనుకగుమ్మంతలుపులు బద్దలుకొట్టి ఇంటిలో ప్రవేశించి తన పెద్ద కొడుకును బలవంతంగా పోలీసు స్టేషనుకు లాగుకొని పోయారని ఆరోపించారు.

ఉద్యోగులకు రు. 50 వేల ఋణం

ఎన్. జి. వో. లు మొన్న జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లి తమకు ఋణ సహాయం కావాలని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాములు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు రూ. 50 వేలను ఋణంగా ఇప్పించగలనని శ్రీ బి. హరిబాబుడు దగ్గరనుంచి మరో 50 వేల రూపాయలు ఋణ సౌకర్యం కలుగజేయడానికి ప్రయత్నించగలనని శ్రీ శ్రీరాములునాయుడు వారికి హామీ ఇచ్చారు.

రణస్థలంసమితిఅధ్యక్షుడు శిజి.సూర్యనారాయణ ఇదివరకే సమితి ఉద్యోగులకు ఋణంగా 20 వేలు ఇచ్చి వున్నాడు శ్రీ టి. అక్కల నాయుడు కూడా తమ సమితి సిబ్బందికి రూ 10 వేలు ఋణ సహాయం చేశారు. (స్వ.వి.)

పగలు 144 సెక్షన్ రాత్రిపూట కర్ఫ్యూ శ్రీకాకుళం పరిస్థితి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 7: శ్రీకాకుళం పట్టణంలో పగటిపూట 144 వ సెక్షన్ రాత్రిపూట 10 నుంచి ఉదయం 8 గంటల వరకు కర్ఫ్యూ అమలులో వుంటోంది. పోస్టాఫీసులు సోమవారం, బుధవారం శుక్రవారం పనిచేస్తున్నాయి.

మొన్న మూడవ తేదీ నుంచి నిరాహారదీక్షా శిబిరాలు పునః ప్రారంభమయాయి.

కేశవరాయనిపాలెంలో సభ

ఇక్కడకు రెండు మైళ్ల దూరంలోని కేశవరాయనిపాలెంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములనాయుడు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ హరిశ్చంద్రరెడ్డి, శ్రీమతి బి. సరోజనమ్మ (శాసనసభ్యులు) శ్రీ తంగి సత్యనారాయణ (మాజీ శాసనసభ్యుడు) శ్రీ గుంటూరు మల్లికార్జునరావు (జిల్లా గ్రంథాలయసంఘం అధ్యక్షుడు) నత్వరమే ప్రత్యేక రాష్ట్రం నిర్మాణం లక్ష్యకతను గురించి మాట్లాడారు. శ్రీకాకుళంలో గత వెల 27 వ నిర్బంధరహితంగా జరిగిన పోలీసు కాల్పులను వారు ఖండించారు. (స్వ. వి.)

ఏలూరు, ఫిబ్రవరి 7: మృతవీరుల సంస్మరణార్థం ఏలూరు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు మవునంగా వూరేగింపు జరిపారు.

పొటాష్ చెఱకు అధికోత్పత్తికి ఎక్కువ ధన లాభములకు అభయమిస్తుంది!

గుర్తుంచుకోండి చెఱకు పంటకు వాడే ఎరువులో పొటాష్ ఎక్కువ పాళ్లలో వాడితే అధిక ధన లాభం

ప్రపంచమంతా జరిగిన పరిశోధనలో పొటాష్ ఎరువులు చెఱకు పంటకు, ఎక్కువ మోతాదులో, విడి విడిగా వాడితే అధిక లాభాలు పొందవచ్చని నిరూపించబడింది. మీరు వాడే నత్రజని, ఫాస్ఫేటు ఎరువులతో మ్యూరియేట్ పొటాష్ వాడితే:

i) అధిక పంట దిగుబడి
బరువైన చెఱకు గడలు
ఎక్కువ చక్కెర, బెల్లం—
ii) బలమైన గడలు-సులభంగా వాలిపోవు
iii) సకాలంలో సమంగా పంట తయారు—
iv) శుద్ధమైన రసం తయారు—

పొటాష్-అనివార్యమైన మొక్కల ముఖ్య పోషక పదార్థం

IPSA POTASH

ఇండియన్ పొటాష్ లిమిటెడ్

8/9, తంబు చెట్టి వీధి, మద్రాసు-1

IPCM-13/71 TEL

రోశయ్య, ఎడ్లపాటి హెచ్చరిక

ఉద్యమ నాయకులపై నెపం వేయటానికి కేంద్రం యత్నం

తెనాలి, ఫిబ్రవరి 7: "ఆంధ్ర ప్రజల దృష్టిలోను అలాగే పొరుగు రాష్ట్ర ప్రజల దృష్టిలోను ఆంధ్రోద్యమ నాయకుల హేతుబద్ధంగా వ్యవహరించుట లేదను నిందకు గురిచేయుటకు కేంద్ర నాయకత్వం ఒక పథకము పన్ని వ్యవహరిస్తున్నది. దీనిని ప్రజాధికం సరిగా అవగాహన చేసుకోవలని కోరుచున్నాను" శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య, శాసన సభ్యులు శ్రీ యడపాటి వెంకటరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

చర్చలకు ఆహ్వానిస్తున్నా ఉద్యమ నాయకులు చర్చలకు వస్తుట లేదని చెప్పేందుకు ఒక ప్రయత్నం స్పష్టంగా కన్పించుచున్నది. రాష్ట్ర విభజన గురించి ప్రధానితో చర్చలకు తన సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ఆదినుండి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటిస్తూవున్నారు. ఆ ప్రకారము ప్రధాని చర్చలకు ఆహ్వానించాలి అలా చేయలేదు. స్థిగా అధికారం లేని కాంగ్రెస్ తరపున ఆహ్వానాలు వస్తున్నవి. ఈ చర్చలవల్ల ప్రయోజనం ఏముంటుంది? అని వారు ప్రశ్నించారు.

ఆదినుండి ప్రధాన మంత్రి ఆంధ్రుల పట్ల కక్షతో వ్యవహరిస్తున్నది. 1969లో తెలంగాణాలో ఇలాంటి ఉద్యమం తలయెత్తినప్పుడు ప్రధాని స్వయంగా అర్ధరాత్రిలో హైదరాబాదు సందర్శించి ఉద్యమ నాయకులతో చర్చలు జరిపారు. నాలుగు మాసాలుగా ఆంధ్ర ప్రాంతం అగ్నిగోళంగా మారి వుంటే ప్రధాని పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల కాంగ్రెసు ఉన్నతాధికార సంఘం ఏర్పరుస్తూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోరుచున్న నాయకులకు అందు స్థానంకల్పించి ప్రత్యేక ఆంధ్రోద్యమ నాయకులకు అందు స్థానం కల్పించలేదు. శ్రీ బి. వి. ప్రధానితో తప్ప మరెవ్వరితో చర్చించినా ఈ సమస్య పరిష్కారంకాదనుదృష్టితోఆమెతోచర్చలుజరుపుదామనుకుంటుంటే ఆమె ఆహ్వానింపకపోగా ప్రక్కన రిచేత పిలిపించి రాలేదని అనిపించవలెనని ప్రయత్నిస్తున్నారి అని వారు విమర్శించారు.

విద్యార్థి నాయకుల అరెస్టుకు నిరసనగా ఊరేగింపు, బహిరంగసభ

విజయవాడ, ఫిబ్రవరి 7: గత 6వతేదీ రాత్రి ఫాసిస్టు వ్యతిరేక దినోత్సవ బహిరంగ సభలో ప్రసంగించి గుంటూరు వెళ్తున్న సందర్భంలో పోలీసులు దొంగచాటుగా అరెస్టు చేసినందుకు నిరసనగా విజయవాడ నగరంలో ఆంధ్ర ప్రభ సెంటరు నుండి నగర ఐక్య కార్యాచరణ సమితి, విద్యార్థి యువజన పరిషత్ ఆధ్వర్యాన నగర వీధులగుండా వూరేగింపు జరిగినది. వూరేగింపులో వెంకయ్య నాయుడు, అగస్టీన్, నాయకులను,కె. హరిబాబును విడుదల చేయాలని "ఇందిరా ఫాసిజం నశించాలని' నినాదాలు నగర వీధులలో ప్రతిధ్వనించాయి. అనంతరం సంగ్రామచౌక్‌లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర విద్యార్థి నాయకులు శ్రీ పి. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఈ విధంగా విద్యార్థి నాయకులను అరెస్టుచేయడం వంటి చర్యలు ఉద్యమాన్నిఆణచలేవని ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ప్రభుత్వము యొక్క దమన చర్యలను విమర్శించిన అరెస్టు చేసినట్లయితే, దమన చర్యలను సాగిస్తున్న వారికి ఏమిశిక్ష విధించాలని సూటిగా ప్రశ్నించారు. ఫాసిస్టు ఇందిర నియంతృత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రలో జరుపబడు ఉద్యమంఅమె పతనానికే దారి తీయగలదని హెచ్చరించారు. నగర విద్యార్థి నాయకులు శ్రీ టి. లక్ష్మీనారాయణ రావు ప్రసంగిస్తూ ఒక వెంకయ్యనాయుడు ఒక అచ్చన్నగార్ని అరెస్టు చేస్తే వందలమంది వేలమంది వెంకయ్యనాయుడులు, అచ్చన్నలు తయారయి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగలరు కావున ఇటువంటి దమననీతి విడనాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు నగర విద్యార్థి సంఘర్ష సమితి కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నాయుడు ప్రసంగిస్తూ రాజకీయ పక్షాలన్నీ ఏకమై ఉద్యమ విజయానికి తోడ్పడాలని కోరారు. జిల్లా విద్యార్థి పరిషత్ నాయకుడు డి. రామచంద్రరావు విజయవాడలో జరిగిన పోలీసు ఘాతుకకృత్యాలనునిశితంగావిమర్శించారు. అట్టి అమానుషకృత్యాలకుబాధ్యులైనవారిపై ప్రభుత్వం చర్యతీసుకోకపోతే ప్రజలే ఆ పనిచేయగలరని హెచ్చరించారు. విద్యార్థి యువజన పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. అచ్యుతరామారావు, కె. బి. ఎన్. కళాశాల విద్యార్థి నాయకులు శ్రీ వెంకయ్యనాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

పెట్రోలు కొరత

విజయవాడ, ఫిబ్రవరి 7: విజయవాడలోను, పరిసర ప్రాంతాలలో త్వరలోపెట్రోలు కొరత ఏర్పడే సూచనలు కన్పిస్తున్నవి. ఇప్పుడు విక్రయ ఉన్న పెట్రోలు నాలుగైదు రోజులకన్నా ఎక్కువ రాక పోవచ్చునని పెట్రోలు వ్యాపారస్తులు చెబుతున్నారు.

విజయవాడకు రోజు 20 వేల లీటర్ల పెట్రోలు కావలసి ఉంటుంది. ఇదిగాక పరిసర ప్రాంతాలకు రోజు 30 వేల లీటర్లు విజయవాడ నుంచి సరఫరా అవుతుంది.

తైలశుద్ధి కర్మాగారాల నుంచి పెట్రోలు సరఫరాకు, రవాణా సౌకర్యాలు స్థంభించి పోయినందున, అదీగాక విద్యుచ్ఛక్తిసమస్యలు లేక తైలశుద్ధి కర్మాగారాలు, సరిగా పనిచేయకుండా ఉన్నందున ఈ కొరత ఏర్పడినటు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విభజనకు జనసంఘ్ తీర్మానం

కాన్పూరులో 18 వ వార్షిక మహాసభలో ప్రతిపాదనకు సిద్ధం

కాన్పూరు, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలనే వాదానికి అనుకూలంగా, జనసంఘం 18వ వార్షిక సమావేశంలో చర్చించి ఆమోదించే నిమిత్తం ఒక తీర్మానాన్ని రూపొందించడం జరుగుతున్నది. ఈ వార్షిక సమావేశం 8వ ప్రారంభం అయి మూడు రోజులు జరుగుతుంది. పార్టీ మాజీ అధ్యక్షులు, శ్రీ ఎల్. కె.అద్వానీ అధ్యక్షత వహిస్తారు.

ముసాయిదా రూపొందించే పార్టీ కమిటీ యీ తీర్మానానికి తుది మెరుగులు దిద్దుతున్నది. ఆ తరువాత దీనిని పార్టీ కార్యవర్గం పరిశీలిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అందోళన పంటివిమిగతా చోట్ల చెలరేగే అవకాశం లేకుండా రాష్ట్రాలను మరింత హేతుబద్ధమైన రీతిలో పునర్వ్యవస్థీకరించాలని కూడా ప్రభుత్వాన్ని అతీర్మానంలో కోరటం జరుగుతుంది.

అంతరంగిక పరిస్థితిపై తీర్మానం అనే పేరుతోఉండేఅతీర్మానంలో 1971లోపాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా జారీ చేయబడిన అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని కూడా కోరటం జరుగుతుంది. అత్యవసర పరిస్థితి కొనసాగించటం అవసరం అయ్యే పరిస్థితి ఏదీ ఇప్పుడు లేదు, అందుచే ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు ఉండే అగత్యంలేదు కనుక అత్యవసర పరిస్థితిని తొలగించాలి అని వాదించబడుతున్నది.

అధికారపక్షం, సి. పి. ఐ.,ల మధ్య ఏర్పడిన పొత్తు గురించి తీర్మానం అందోళన వ్యక్తం చేస్తున్నది. ఈ పొత్తు ప్రభుత్వం నిరంకుశ వైఖరికి దారి తీస్తున్నదని విమర్శించబడింది.

బాధ్యత గుర్తెరిగిన వ్యక్తులు కొందరు ముఖ్యమంత్రులైనా, ఇతర ఉన్నత అధికారులైనా చేసినఆరోపణలనుత్రోసిపుచ్చుతూ వారిని సమర్థిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వమును, ప్రధాన మంత్రినీ, తీర్మానంలో నిశితంగా విమర్శించటం జరిగింది.

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. మాఘ శుద్ధ పంచమి 1973 ఫిబ్రవరి 8 గురువారం మాఘ శుద్ధ పంచమి సా.11-58, రేవతి సా. 7-07, వర్జ్యం ఉ. 7-29 ల 9-02 కు. 1973 ఫిబ్రవరి 9 శుక్రవారం శుద్ధ షష్ఠి సా. 10-23, అశ్విని సా. 6-08, వర్జ్యం సా. 2-18 ల 3-50 కు, వర్జ్యం రా. 3-16 ల 4-47 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొప్పరించిన
పరవరి యుత్సియము తన మనంబున కగు దా
పొరులకు నని పేయుకునికి
నరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము.)

శ్రీ పరీధావి సం. మాఘ శుద్ధ పంచమి
గురువారం

ఢిల్లీవారు దిగిరావాలి!

అతి ముఖ్యమయినదిగా కనిపించటంలో ఆశ్చర్యంలేదు.

ఆంధ్రులలో తీవ్రమయిన భయాందోళనలు చెలరేగేటానికి కారణమయిన ముల్కీ నిబంధనలు కేంద్ర ప్రభుత్వం కొన్ని రాజకీయావసరాలని బట్టి అమలు పరిచి ఉండవచ్చు. ఇది సరయిన పని కాదని కేంద్ర నాయకత్వం ఇప్పటికయినా గ్రహించి ఉండవచ్చు. అయితే, చేసిన పని తప్పు అని ఒప్పుకొనటానికి పట్టుదల అడ్డం రావచ్చు. ఈ పట్టుదల వదలినప్పుడే ఆంధ్రదేశానికి విముక్తి ఏర్పడుతుంది. ఇంతలో కేంద్ర నాయకత్వం ఆంధ్ర విషయంలో అవలంబిస్తున్న విధానాలన్నిటినీ ప్రజలు శ్రద్ధాసక్తులతో గమనిస్తూ ఉంటారు. ఇటీవలే జరిగిన కేంద్ర మంత్రివర్గం పెంపుదల నీటిలో ఒకటి.

సోమవారంనాడు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు, రాజకీయాలలో అందరికీ సుపరిచితులూ అయిన శ్రీ కొత్త రఘురామయ్యగారు కాబినెట్ హోదాకల మంత్రిగా పదవీస్వీకారం చేశారు. కేంద్ర మంత్రివర్గంలో వారు చేరటంతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రుల సంఖ్య మూడుకి పెరిగింది. తక్కిన ఇద్దరూ కాబినెట్ హోదాలేని వారే. తమ ప్రాంతంలో చరిత్రలో అపూర్వమయిన అలజడి జరుగుతూ ఉంటే వీరు ఉదాసీనంగా ఉండిపోయినట్లే తోస్తుంది. కాంగ్రెసుపార్టీలో ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితిని బట్టి పదవులని స్వీకరించేవారు ప్రధానమంత్రితో విర్రొమ్మెహమాటంగా అన్ని విషయాలు చర్చించి ప్రజలకోర్కె ప్రకారం నడుచుకొనమని చెప్పగల రనుకొనటానికి అవకాశం లేదు.

ఇక కేంద్ర మంత్రివర్గంలో జరిగిన ఇతర మార్పులని పరిశీలించి చూస్తే ఆంధ్రులకి ఆశాజనకంగా ఉండగలిగిన అంశాలు ఏవీ కలిపించవు. ప్రధాన మంత్రికి ఆత్మీయులుగా పేరుపొందిన వ్యక్తి ఆంతరంగిక వ్యవహారశాఖకి మంత్రి అయ్యారు. వీరికి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కొంత సంబంధం లేక పోలేదు. ఇంతవరకూ కేంద్ర నాయకత్వం ఆంధ్ర విషయమయి అవలంబిస్తూ వచ్చిన ధోరణిలో వీరి ప్రమేయం ఉన్నదనే అంటారు.

దీనంతటినీబట్టి, కేంద్ర మంత్రివర్గంలో జరిగిన మార్పులు, పెంపుదలలు ఆంధ్ర ప్రాంత వారికి ప్రయోజనకరంగా యనుకొనటానికి అవకాశం కల్పించేట్లుగా లేవనే అనిపిస్తుంది.

పత్యాగ్రహం చెయ్యటం అంటే ఏమిటో అరిటేరిన నాయకులు ఉద్యమంలో ఉన్నారు. ఉద్యమాన్ని గాలికి వదిలివేయక కార్యసాధక మైన రూపందిద్ది అలా స్వల్పకాలంలో ఆదర్శ సిద్ధికి పూనుకోవలెను. అన్ని ప్రయత్నాలు నిరోత్సాహం కావలెను. ఇంకా అరెస్టులు, నిర్బంధాలు, దెబ్బలు, కాల్పులు, చావులు ఉండవచ్చును. ఢిల్లీని చూచి వణక వలసినది లేదు. వంగవలసిన పనిలేదు. ఈ ఉద్యమం నీకు నీవిధానాలకి నీ సౌకర్యానికి నృతిలేకమని నీవు భావించటం మాత్రం చాలా బాధగా ఉన్నదని చెప్పవలసినదే కాదు. కొత్త రాష్ట్రాలు కూడా నీ నాయకత్వం నీ విధి విధానాలు చెల్లవని దాసోహం కానక్కర్లేదు. ప్రజకి లేని విశేష ప్రజ్ఞ ప్రధానికి లేదు. ఆమెని ఆమె పార్టీని ఎదిరించటం ఆమె విధానాలని ఎదిరించటం ప్రజాస్వామ్యంలో ఎదిరి పక్షాల ప్రధాన హక్కు కదా! దానికెందుకు అంత వాపోవటం? కొత్త ఆంధ్ర—తెలంగాణ రాష్ట్రాలలో ఎవరు అధికారం చేపడతారో ఎవరు చెప్పగలరు? ఆంధ్ర ప్రభుత్వం ఢిల్లీని పాడుబాలో ఉంచవలసి రావచ్చును ఈ ఉద్యమ పరిణామాల్లో అదొకటి కావచ్చును.

—ఆదా]

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు

ఆంధ్రదేశంలో ప్రజల నిత్యజీవితం అన్నివిధాలుగా కుంటువడి పోయింది, ఇంకా ఇంకా కుంటువడుతున్నది కూడా. రవాణా, విద్యుచ్ఛక్తి, బాంక్ పనులు, పరిపాలన, విద్య-ఇవన్నీ స్తంభించి పోతున్నాయి. ఆంధ్రప్రజలు మాత్రం కేంద్ర నాయకత్వం అవలంబిస్తున్న వైఖరినిచూసి నిస్పృహ చెందకుండా ప్రత్యేకాంధ్రరాష్ట్రం కోసం తమ ప్రయత్నాలు జరుపుతూనే ఉన్నారు. (ఇవి ఎంత శాంతియుతంగా జరిగితే అంతమంచిది; హింసామార్గాన్ని వీరు నమర్థించలేరు) ప్రజలు నిర్విరామంగా జరుపుతున్న ఉద్యమం ఎంత త్వరలో విజయం సాధిస్తుందో చెప్పలేము. కాని నేటి పరిస్థితులలో ఆంధ్రులకి ఉన్నా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సిద్ధి ఒకటే కల్పించేట్లుగా లేవనే అనిపిస్తుంది.

దినఫలం

8-2-1973 గురువారం
శకం 1894 మాఘమాసం 19
నూతన వ్యవహారాలకి

ఫిబ్రవరి 8 గురువారం—మధ్యాహ్నం గం. 11-58 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

9 శుక్రవారం—ఉదయం గం. 10-23 వరకు తిథి మంచిదికాదు తరువాత మంచిది. సాయంత్రం గం. 6-08 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు

ఫిబ్రవరి 8 గురువారం—మధ్యాహ్నం గం. 11-58 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. సాయంత్రం గం. 7-07 వరకు మిత్రయోగం మంచిది. తరువాత మహాపయోగం మంచిది.

9 శుక్రవారం— ఉదయం గం. 10-23 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 6-08వరకు నక్షత్రం మంచిది.(వజ్రయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు.(ముద్గరయోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.

మేషం :— అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త చేసికోవడం తగదు. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

వృషభం:— వ్యవహారంలోనైనా చేపట్టిన ఫలితంతో సంతృప్తి పొందిడంమంచిది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి విద్యాసంతోషాలు లభిస్తాయి. కృత్తిక నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం:— వృత్తి వ్యాపారాల్లో మీకార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సాటివారితో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు క్రమపద్ధతి ఫలిస్తాయి. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం :— వ్యాపారంలో అనుకూల వార్తలు వింటారు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఏపేదరాలకే పాల్గొంటారు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకుమాత్రంబాగుండదు.

సింహం:— కొన్నివ్యవహారాలో మీ తాలాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. అనవసరమైన వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

కన్య:—ముఖ్యమైన పనులు యీరోజున పూర్తి చేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు క్రమపద్ధతి ఫలిస్తాయి. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల :— ఈ దినంనాడు కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో క్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. విశాఖ నక్షత్ర జాతకులుజాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

వృశ్చికం:—మీ ప్రయత్నాలనిరాటంకంగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రంబాగుండదు.

ధనస్సు:—మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

మకరం:—వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం :—అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో మాతనావకాశాలు లభిస్తాయి. బంధు మిత్రులను కలుసుకొంటారు. శతభిషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

మీనం :— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మాతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. రేవతీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్]

ఆత్మాహుతి వలదు

అయ్యా! మనమాజీ ఉపముఖ్యమంత్రి గారైన బి. వి. సుబ్బారెడ్డిగారు ఇటీవల పలుప్రాంతాలలో నిర్వహించినపుడు ప్రత్యేకాంధ్ర కొరకు ఆత్మాహుతి చేసుకొంటరని కొన్ని పత్రికలలో వార్తలు మనము నిత్యము చూచుచున్నాము. వారికినామనవి ఏమనగా ఆనాడు ద్రౌపది శపథముచేసి కౌరవ వంశమును నాశనము చేయలేదా! అలాగే రుద్రమ్మదేవి, బాలచంద్రుడు ఎలాంటి త్యాగాలు చేసినారో మనకు తెలియదా! కాబట్టి సుబ్బారెడ్డిగారు ఆత్మాహుతి మానవలసినదిగా ప్రార్థన.

దేవుడు మనకు మానవజన్మ ప్రసాదించాడు. దానిని మనము సద్వినియోగము చేసుకొనవలెను. కాబట్టి ఉద్యమములో నాయకునిలోపము రాకుండా వారు నాయకత్వము వహించి, శాంతియుతముగా నడుపగలరని ప్రార్థన.

విమలా రామకృష్ణ
పటమట.
విజయవాడ— 6.

బంధ విముక్తి...

అయ్యా, పక్షైక్యతావాదులైన కొంత మంది మాజీమంత్రులు, శాసన సభ్యులు యింకా కొందరు, సమైక్యతవల్ల 'అబ్బో చాలా లాభాలు విభజనవల్ల చాలనష్టాలు సమస్యలు వుంటాయి' అని అంటున్నారు. కనిపించినప్పటికి వుత్పన్నమయ్యే సమస్యలు ఏమిటో చెప్పుటలేదు. అంటే దీనిఅర్థం అవేమిటో వారికి వారికే తెలియని స్పష్టం అవుతోంది. నిజంగా వారికి తెలిసివుంటే ప్రజలముందుకు వచ్చిగాని, పత్రికా ప్రకటనల ద్వారాగాని చెప్పియుండవచ్చును. ఇప్పటి వరకూ పక్షైక్యఆంధ్ర ప్రదేశ్‌లో 16 సంవత్సరములలోనూ ఆంధ్రులకు జరిగిన అన్యాయాలు నిరంగా లెక్కలతో సహా పేర్కొని ప్రకటించడం జరిగింది. వాటిని యీసారైనా తావాదులు ఖండించలేకపోయారు. అంటే అవి అన్నియు యదార్థములనవచ్చును.

యిప్పటికైనా మించిపోయినదేమీ లేదు. సమైక్యతావాదులని చెప్పుకొని పైదరాబాదులో బంధింపబడిన ఆంధ్రులు 'జైఆంధ్ర' ఉద్యమంలో చేరి బంధ విముక్తులు కండి.

'జై ఆంధ్ర'
ఎన్. సత్యవతి
పున్నమ్మతోట
విజయవాడ—10.

అమ్మా, ఓ ఇందిరమ్మ!

ఎనలేని కీర్తి ప్రతిష్ఠలుగల్గిన భారత మాతవుత్రికాలు నుద్ధరించినావు తాత తండ్రులను మించిన ఖ్యాతి పొందినావు

చేసిన తప్పులను దిద్దుకొనలేక,
నీముందు నిజము చెప్పలేనిస్వార్థపరుల
కల్లి బొల్లి మాటలను నమ్మక
ఇకనైన
జాపు ధర్మము, స్వబుద్ధితోనాలో
చించుకొని,
ఆబాల గోపాలము నమ్మ యని
సెప్పు వీరంగున,
మా ఆంధ్ర రాష్ట్రంబు మాకుఇచి
జేజేలుపందుకొనవమ్మా వోఇందిరమ్మా

విజయవాడ. పానకరావు
శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నపత్రం
కమిటీ సిబ్బంది.
(విజయవాడ.—1.)

ఆంధ్రుల్లారా!

ఇందిరపథకం మనకొద్దోయ్
బంగారు ఆంధ్ర మె కావాలోయ్
ఆసమానత్వమె మనకొద్దోయ్
సమానత్వమే కావాలోయ్..

అందరి అండా మీకు దొయ్
ఆత్మబలంతో సాగండోయ్
దురాక్రమించిన ప్రధాని పథకం
తిరోగమింపే వినాలోయ్.

డా. కోటనిత్యానందశాస్త్రి
బిసెంట్‌రోడ్
విజయవాడ—3.

వేర్పాటు వినాశకరం!

తెలుగు దేశాన్ని అనగా విశాలాంధ్రను చీల్చటానికి కొందరు చేయుచున్న ఆందోళన ప్రజాక్షేమము కోరే ప్రతివారికి విచారము కలిగించక తప్పదు. చాలకాలము తెలుగు దేశాన్ని 'బ్రిటిష్ ఆంధ్ర'యని 'నిజాం ఆంధ్ర'యని వేరు వేరు పేర్లతో పిలుచుచుండుట ఆంధ్రులకు తల వంపులు కావటం చేతను, ప్రజాస్వామ్యానికి విరుద్ధం కావటం చేతను ప్రజాక్షేమము కోరే వారందరు ముక్కోటి కంఠములతో యిచ్చిన నినాదము, 1956లో సఫలీకృతమైనందుకు తెలుగు ప్రజలకు గర్వకారణం. ఇతర భాషల ప్రజలు కూడ మన మార్గమునే అవలంబించారు. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యము కావాలె' యని అరిచిన గొంతుల బొంగురుతనము ఇంతవరకు పోనేలేదు. అప్పుడే 'ప్రత్యేక తెలంగాణ' యని కొందరు 'ప్రత్యేక ఆంధ్ర'యని కొందరు కేకలు వేయుటం కోచనీయం. నిజాం పరిపాలనలోనూ, ఆంధ్ర ముఖ్యమంత్రుల పరిపాలనలోనూ తెలంగాణ ప్రజల వెనకబడ్డతనము తొలగిపోలేదు. మంత్రులు శాసనసభ్యులు (ఇరువైపులవారు) పదవీ ఫలితములను "గుటకాయ స్వాహా" చేసుకుంటూ తెలంగాణ ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి అన్యాయము చేసిన విషయము లోకవిదితమైన యథార్థము. గుడ్డివారు కూడ కాదనలేని విషయము. అట్లాగే రాయలసీమ శ్రీకాకుళం జిల్లాలు కూడ ఇంకా వెనకబడే యున్నవి.

తెలంగాణా ప్రజలు పైకి రావటం కొరకు కొద్ది సంవత్సరములు ప్రభుత్వోద్యోగములలో రక్షణ కల్పించటం అత్యవసరమై యున్నది. సమంజసము కూడ. అంతేగాదు ప్రభుత్వము యొక్క పవిత్ర ధర్మం. ఇది దయదాక్షిణ్యాల మీద ఆధారపడి లేదు. ఇదివరకు చేసిన పొరబాట్లను సరిదిద్దుకొనుట మాత్రమే. వెనుకబడ్డ వర్గాలకు, హరిజన గిరిజనాదులకు, అవసరమైన రక్షణ యివ్వటం రాజ్యాంగ చట్ట రీత్యా ప్రజలు అమోదించారు. ఇందులో కొత్త ఏమియు లేదు. అన్యాయము లేదు. ఈవిషయములో సూత్రాలను సిద్ధాంతాలను వల్లించటానికి తావులేదు. ఇతే, ఇదే అవకాశముగా తీసుకొని గొంతెమ్మ కోర్కెలు ప్రత్యేక తెలంగాణవాదులు కోరుచున్నారు. అది దుర్మార్గత. చిన్న తప్పులకు మరణ దండనలు విధించే దుష్టబుద్ధి. ఇట్లా కోరేవారు అభివృద్ధినిరోధకుల ప్రేరేపణలకు లొంగిపోయిన వారే. ఎంతవరకు రక్షణ కల్పించవలెనను విషయములో ఆంధ్ర మంత్రులు, తెలంగాణా మంత్రులు సోదరుల వలె పరిష్కరించుకో లేకపోయినారు. అందుచేత ఉభయులు ప్రధాన మంత్రి గారిని మధ్యస్థత్వము చేయవలసినదిగా ప్రార్థించారు. వారు నిష్పక్షికముగా వివారించి సరియైన మధ్యమార్గమును తీర్చుగా ప్రకటించారు. ఆ న్యాయమైన తీర్పును అంగీకరించక ప్రత్యేక తెలంగాణా కావాలెనని కొందరు, ప్రత్యేక ఆంధ్ర కావాలెనని ఆందోళన లేవదీయటం అవినీతికరం. దురుద్దేశముతో నిండియున్నది. ప్రధానమంత్రికి పక్షపాతబుద్ధిని ఆరోపించటం ఘోరతుకృత్యము. ఆ తీర్పును ఆమోదిస్తూ వీలైనా సదుపాయాలు కావలసియుంటే ఉభయులు కోరవచ్చు. ప్రధాని తీర్పు ప్రకారము తెలంగాణ ప్రజలకు వచ్చే సమంజసమైన రక్షణ కొద్ది సంవత్సరాల పాటు మాత్రమే యున్నది. అది విషమా తీసుకొని విశాలాంధ్ర ఖండన కోరటం ప్రజాశత్రువులు మాత్రమే చేయగలసిన పని. "ఎలుక కోసం ఇంటో చిచ్చు పెట్టుకోవటం" లాంటి విధానమూడత్వము.

ఒకవేళ ఖండనే జరిగితే కృష్ణా గోదావరీ తుంగభద్రా జలాలు, పెట్టుబడులు కట్టడములు జమాఖర్చులు అన్నీ సమస్యలే కాగలవు. ఇప్పటికే నదీజలాల విషయాలలో మహారాష్ట్ర, మైసూర్లతో మనకు వివాదాలు ఏర్పడ్డాయి. పంపిణీ సమస్యలు అందరికీ సంతృప్తికరముగా పరిష్కరించుట బ్రహ్మాండవుని వశముకాదు. న్యాయమైన పరిష్కార మార్గములు మూసినూ అప్పుడూ ఇదే గోల. సమంజస పరిష్కారధిక్కారము తథ్యము. అప్పుడు రెండే ఉపాయాలు, ఒకటి భారతదేశములో నుంచి విడిపోవాలెనని కేకలు వేయటం. లేక రెండవది, నందిగామ కోదాడుల మధ్యనో, కర్నూల మహబూబ్‌నగర్ల మధ్యనో, నాగార్జునసాగర్‌డామ్ మీదనో భద్రాచల ప్రాంతమునవో, 'కురుక్షేత్రం' నిర్ణయించుకొని సర్వవినాశకరమైన యుద్ధాలు చేయటం. ఇవే పేర్పాటు దారులు తీసే మార్గాల పర్యవసానం. "తస్మాత్ జాగ్రత! జాగ్రత!" వేర్పాటు దారుల దుర్మార్గాలను కుతంత్రములను మట్టుపెట్టవలసినదిగా తెలుగు సోదర సోదరీమణులకు విజ్ఞప్తి చేయుచున్నాము.

ఉన్నవ గోపాలకృష్ణయ్య,
'జ్యోతి'
ఇగుకునుంజల్ కాలనీ
హైదరాబాదు—4.

2 రోజులు

అయ్యా, రాష్ట్రవిభజన ప్రశ్నమము ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులలో బలిష్ఠంగా వున్నది. పాలక పార్టీలో సంక్షోభాన్ని తెచ్చినది కేంద్ర ప్రభుత్వమును తికమకపడేటట్లు చేస్తున్నది. అయినా కేంద్ర ప్రభుత్వము దిగిరావటములేదు. కాబట్టి విడివిడిగా రాష్ట్ర విభజనాద్యమాలు సమిష్టిగా జరగవలసియున్నది. ఇది అంత కష్టతమైన పని యేమీ కాదు.

జనసంఘం, స్వతంత్ర, సోషలిస్టు పార్టీలు దేశ రాష్ట్ర వ్యాపిత పార్టీలు. ఇవి రాష్ట్ర విభజనను సమర్థిస్తున్నవి. ఓటిని సమర్థించే వారు కాంగ్రెసు వారిలోను వున్నారు. వీరు సమిష్టిగా కృషి చేయటానికి అడ్డు యేమి?

ఇరు ప్రాంతాలలోని అధిక ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర విభజనను కోరుతున్నాయి. వీరిలో ఎన్. టి. ఒక మనిషి వున్నంత వైషమ్యము లేదు. వీరు కూడ సమిష్టి కార్యాచరణకు పూనుకోవచ్చు.

ఆంధ్ర, తెలంగాణా ఎన్. జి. వోల మధ్య విరోధాలను మండే తీవ్ర వైషమ్యము వున్నా, 1958 నుండి 1969 కూడ సమిష్టిగా కృషి చేయుటము అంత క్లిష్టమయిన పని యేమికాదు. వీరంతా యిక మీదట ముల్కీ సమస్య, ప్రమోషను సమస్యలు అటుంచి రాష్ట్ర విభజనే ప్రధానమైన సమస్యగా ఎంచుకుంటే వరస్టరి విద్వేషాలకు తావుండదు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతవాసులంతా ఒకే యెత్తున రాష్ట్ర విభజన వుద్యమము లయబడితే 2 రోజులలో అప్పు సత్యాన్ని మద్రాసు— కేరళ, మరి ప్రస్తుతం ఆంధ్రలోని ఉద్యమం చూస్తే అయితేనేమి, చక్కగా తెలుసుకోవచ్చు. పండితీ ప్రకర్ష కలవారల్లా వండితుడు కాదు. లెక్కాం తెలిసిన వారే నరయిన పండితుడు. నేటి ఈ ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరు. ప్రత్యేకాంధ్ర యిచ్చి తీరవలసిందే. లేనిచో ఈ ప్రజా ఉద్యమం అనే కొరడా పై తెలిసిన పులిని, దానిపై నడిచే వారిని తప్పక వెంటాడి తగు పాటం నేర్పగలదు.

జై ఆంధ్ర! జైజై ఆంధ్ర!!

సీతారామపురం, వి. నారాయణ,
విజయవాడ—2. (ఒక పౌరుడు)

పాఠకులలేఖలు

ప్రత్యేకాంధ్ర కొరకు ఆత్మాహుతి చేసుకొందురని కొన్ని పత్రికలలో వార్తలు మనము నిత్యము చూచుచున్నాము. వారికినామనవి ఏమనగా ఆనాడు ద్రౌపది శపథముచేసి కౌరవ వంశమును నాశనము చేయలేదా! అలాగే రుద్రమ్మదేవి, బాలచంద్రుడు ఎలాంటి త్యాగాలు చేసినారో మనకు తెలియదా! కాబట్టి సుబ్బారెడ్డిగారు ఆత్మాహుతి మానవలసినదిగా ప్రార్థన.

దేవుడు మనకు మానవజన్మ ప్రసాదించాడు. దానిని మనము సద్వినియోగము చేసుకొనవలెను. కాబట్టి ఉద్యమములో నాయకునిలోపము రాకుండా వారు నాయకత్వము వహించి, శాంతియుతముగా నడుపగలరని ప్రార్థన.

విమలా రామకృష్ణ
పటమట.
విజయవాడ— 6.

బంధ విముక్తి...

అయ్యా, పక్షైక్యతావాదులైన కొంత మంది మాజీమంత్రులు, శాసన సభ్యులు యింకా కొందరు, సమైక్యతవల్ల 'అబ్బో చాలా లాభాలు విభజనవల్ల చాలనష్టాలు సమస్యలు వుంటాయి' అని అంటున్నారు. కనిపించినప్పటికి వుత్పన్నమయ్యే సమస్యలు ఏమిటో చెప్పుటలేదు. అంటే దీనిఅర్థం అవేమిటో వారికి వారికే తెలియని స్పష్టం అవుతోంది. నిజంగా వారికి తెలిసివుంటే ప్రజలముందుకు వచ్చిగాని, పత్రికా ప్రకటనల ద్వారాగాని చెప్పియుండవచ్చును. ఇప్పటి వరకూ పక్షైక్యఆంధ్ర ప్రదేశ్‌లో 16 సంవత్సరములలోనూ ఆంధ్రులకు జరిగిన అన్యాయాలు నిరంగా లెక్కలతో సహా పేర్కొని ప్రకటించడం జరిగింది. వాటిని యీసారైనా తావాదులు ఖండించలేకపోయారు. అంటే అవి అన్నియు యదార్థములనవచ్చును.

యిప్పటికైనా మించిపోయినదేమీ లేదు. సమైక్యతావాదులని చెప్పుకొని పైదరాబాదులో బంధింపబడిన ఆంధ్రులు 'జైఆంధ్ర' ఉద్యమంలో చేరి బంధ విముక్తులు కండి.

'జై ఆంధ్ర'
ఎన్. సత్యవతి
పున్నమ్మతోట
విజయవాడ—10.

అమ్మా, ఓ ఇందిరమ్మ!

ఎనలేని కీర్తి ప్రతిష్ఠలుగల్గిన భారత మాతవుత్రికాలు నుద్ధరించినావు తాత తండ్రులను మించిన ఖ్యాతి పొందినావు

చేసిన తప్పులను దిద్దుకొనలేక,
నీముందు నిజము చెప్పలేనిస్వార్థపరుల
కల్లి బొల్లి మాటలను నమ్మక
ఇకనైన
జాపు ధర్మము, స్వబుద్ధితోనాలో
చించుకొని,
ఆబాల గోపాలము నమ్మ యని
సెప్పు వీరంగున,
మా ఆంధ్ర రాష్ట్రంబు మాకుఇచి
జేజేలుపందుకొనవమ్మా వోఇందిరమ్మా

విజయవాడ. పానకరావు
శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నపత్రం
కమిటీ సిబ్బంది.
(విజయవాడ.—1.)

ఆంధ్రుల్లారా!

ఇందిరపథకం మనకొద్దోయ్
బంగారు ఆంధ్ర మె కావాలోయ్
ఆసమానత్వమె మనకొద్దోయ్
సమానత్వమే కావాలోయ్..

అందరి అండా మీకు దొయ్
ఆత్మబలంతో సాగండోయ్
దురాక్రమించిన ప్రధాని పథకం
తిరోగమింపే వినాలోయ్.

డా. కోటనిత్యానందశాస్త్రి
బిసెంట్‌రోడ్
విజయవాడ—3.

వేర్పాటు వినాశకరం!

తెలుగు దేశాన్ని అనగా విశాలాంధ్రను చీల్చటానికి కొందరు చేయుచున్న ఆందోళన ప్రజాక్షేమము కోరే ప్రతివారికి విచారము కలిగించక తప్పదు. చాలకాలము తెలుగు దేశాన్ని 'బ్రిటిష్ ఆంధ్ర'యని 'నిజాం ఆంధ్ర'యని వేరు వేరు పేర్లతో పిలుచుచుండుట ఆంధ్రులకు తల వంపులు కావటం చేతను, ప్రజాస్వామ్యానికి విరుద్ధం కావటం చేతను ప్రజాక్షేమము కోరే వారందరు ముక్కోటి కంఠములతో యిచ్చిన నినాదము, 1956లో సఫలీకృతమైనందుకు తెలుగు ప్రజలకు గర్వకారణం. ఇతర భాషల ప్రజలు కూడ మన మార్గమునే అవలంబించారు. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యము కావాలె' యని అరిచిన గొంతుల బొంగురుతనము ఇంతవరకు పోనేలేదు. అప్పుడే 'ప్రత్యేక తెలంగాణ' యని కొందరు 'ప్రత్యేక ఆంధ్ర'యని కొందరు కేకలు వేయుటం కోచనీయం. నిజాం పరిపాలనలోనూ, ఆంధ్ర ముఖ్యమంత్రుల పరిపాలనలోనూ తెలంగాణా ప్రజల వెనకబడ్డతనము తొలగిపోలేదు. మంత్రులు శాసనసభ్యులు (ఇరువైపులవారు) పదవీ ఫలితములను "గుటకాయ స్వాహా" చేసుకుంటూ తెలంగాణా ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి అన్యాయము చేసిన విషయము లోకవిదితమైన యథార్థము. గుడ్డివారు కూడ కాదనలేని విషయము. అట్లాగే రాయలసీమ శ్రీకాకుళం జిల్లాలు కూడ ఇంకా వెనకబడే యున్నవి.

తెలంగాణా ప్రజలు పైకి రావటం కొరకు కొద్ది సంవత్సరములు ప్రభుత్వోద్యోగములలో రక్షణ కల్పించటం అత్యవసరమై యున్నది. సమంజసము కూడ. అంతేగాదు ప్రభుత్వము యొక్క పవిత్ర ధర్మం. ఇది దయదాక్షిణ్యాల మీద ఆధారపడి లేదు. ఇదివరకు చేసిన పొరబాట్లను సరిదిద్దుకొనుట మాత్రమే. వెనుకబడ్డ వర్గాలకు, హరిజన గిరిజనాదులకు, అవసరమైన రక్షణ యివ్వటం రాజ్యాంగ చట్ట రీత్యా ప్రజలు అమోదించారు. ఇందులో కొత్త ఏమియు లేదు. అన్యాయము లేదు. ఈవిషయములో సూత్రాలను సిద్ధాంతాలను వల్లించటానికి తావులేదు. ఇతే, ఇదే అవకాశముగా తీసుకొని గొంతెమ్మ కోర్కెలు ప్రత్యేక తెలంగాణవాదులు కోరుచున్నారు. అది దుర్మార్గత. చిన్న తప్పులకు మరణ దండనలు విధించే దుష్టబుద్ధి. ఇట్లా కోరేవారు అభివృద్ధినిరోధకుల ప్రేరేపణలకు లొంగిపోయిన వారే. ఎంతవరకు రక్షణ కల్పించవలెనను విషయములో ఆంధ్ర మంత్రులు, తెలంగాణా మంత్రులు సోదరుల వలె పరిష్కరించుకో లేకపోయినారు. అందుచేత ఉభయులు ప్రధాన మంత్రి గారిని మధ్యస్థత్వము చేయవలసినదిగా ప్రార్థించారు. వారు నిష్పక్షికముగా వివారించి సరియైన మధ్యమార్గమును తీర్చుగా ప్రకటించారు. ఆ న్యాయమైన తీర్పును అంగీకరించక ప్రత్యేక తెలంగాణా కావాలెనని కొందరు, ప్రత్యేక ఆంధ్ర కావాలెనని ఆందోళన లేవదీయటం అవినీతికరం. దురుద్దేశముతో నిండియున్నది. ప్రధానమంత్రికి పక్షపాతబుద్ధిని ఆరోపించటం ఘోరతుకృత్యము. ఆ తీర్పును ఆమోదిస్తూ వీలైనా సదుపాయాలు కావలసియుంటే ఉభయులు కోరవచ్చు. ప్రధాని తీర్పు ప్రకారము తెలంగాణా ప్రజలకు వచ్చే సమంజసమైన రక్షణ కొద్ది సంవత్సరాల పాటు మాత్రమే యున్నది. అది విషమా తీసుకొని విశాలాంధ్ర ఖండన కోరటం ప్రజాశత్రువులు మాత్రమే చేయగలసిన పని. "ఎలుక కోసం ఇంటో చిచ్చు పెట్టుకోవటం" లాంటి విధానమూడత్వము.

ఒకవేళ ఖండనే జరిగితే కృష్ణా గ

ప్రజాఉద్యమాన్ని కించ పరిచే వారికి శాస్తి తప్పదు

విజయవాడలో శ్రీ గౌతు లచ్చన్న హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 7: ప్రపంచ చరిత్రలోనే కనీవినీవిరుగని మహోన్నత దశకు చేరిన యీ ఉద్యమాన్ని యింకా ప్రజా ఉద్యమంగా గుర్తించకపోయినట్లయితే అట్టి వారికి యీహదరలోకాలలో ఎక్కడా "పుట్టి గతులుండవు" ఉద్యమాన్ని అవహేళన చేసే వారిని వక్రభాష్యంచేసే వారిని ప్రజలు క్షమించరు అని ఆంధ్రప్రజాపరిషత్ అధ్యక్షులు కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్ష వర్గంలో ఒకరు అయిన సర్దార్ గౌతులచ్చన్న నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో హెచ్చరించారు.

హిరణ్యకశిపునికి 'నిమ్మవు' ఎక్కడా కనిపించకపోవటమ్లు యీ వాడు ఉద్యమం కొందరికి ఎక్కడా కనిపించటం లేదంటున్నారు. వీరికి ఉద్యమ స్వరూపం హిరణ్యకశిపునికి నరసింహావతార దర్శనం వలె జరిగి తగిన శాస్తి జరుగక తప్పదని శ్రీ లచ్చన్న శ్రీమతి యిందిరాగాంధి మొదలుగాగల సమైక్యవాదులనందరిని హెచ్చరించారు.

ప్రధానమంత్రి యిదేదో ప్రయోగిస్తే రిమోట్ కంపెనీ వ్యవహారమైనట్లు శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని "బురిడీ" చేసి ఢిల్లీకి రప్పించి మాయ చేద్దామనుకుంటున్నదేమో, అది చెల్లదు. సాగదు. ఇది నాయకులచేతులలో వున్న ఉద్యమం కాదు. ప్రజలచేతుల్లో వున్న ఉద్యమం అని కూడా శ్రీ లచ్చన్న వివరించారు. కేంద్రం రాష్ట్రంలో వున్న గవర్నర్ ప్రభుత్వం కూడా ఉద్యమంలో చిలికలకు ప్రయత్నాలు చేయటం యిన్నిసార్లు వివరించటం అమ్మవారి యొక్క శ్రేయస్సు దృష్ట్యా మంచిది అని హితవు చెప్పారు. కేంద్ర సాయులకు కాంగ్రెసు వారికి మధ్య ఉద్యమంలో విభేదాలు విడిదాలు, అర్పించే కుతంత్రాలు, కుమ్ములాటలు హైదరాబాద్‌లోను, ఢిల్లీలోను జరగుతున్నాయి అన్న ఉద్యమాన్ని యీ దశలో మెప్పపోటు పొడవటం "బ్రహ్మ తరం కాదు" అని అన్నారు.

దీనికి పరిష్కారం?

దుర్యుక్తమైన ఉద్యమంలో వున్నవి అన్ని కేంద్రం ఆలోచనలకు నిశితంగా కనిపిస్తూన్నాయి అని శ్రీ లచ్చన్న అభిప్రాయం చేసింది ప్రజలు కాదు. ఆ మాటకొస్తే పనైక్యత కోసం నిజాయితీగల నిర్మలంగా అనిపిస్తోంది. యీ ఉద్యమాన్ని దుర్యోధనుడితో తెలంగాణా పక్షపాతంతో పలకస్తూన్నారు. ప్రజలు తమ శక్తిని గుర్తించి వాయకులచేత తమ అభీష్టానికి అనుగుణంగా నడిపించే యీ ఉద్యమం స్వర్ణాక్షరాలతో లిఖితమై రాణిస్తుందని ఆయన చెప్పారు. రాయలసీమను పర్యటించి వచ్చిన ఆయన అక్కడ కనీవినీవిరుగని మహోజ్వల ఉద్యమం సాగుతున్నది అని చెప్పారు. "రాష్ట్రం ప్రకటిస్తే రాయబారాలకు తావు లేదు" అన్నారాయన. ఇక ఉద్యమం తీవ్రతరం చేసే విషయములో ఆంధ్రలో ప్రభుత్వాన్ని నామరూపక్రియలు లేకుండాచేసి రాష్ట్రాన్ని సాధించడంలో అన్ని శక్తియుక్తులు వాడాలని ఆయన కోరారు. శ్రీరామచంద్రుడు సీతాన్వేషిగా లంకకు హనుమంతుని పంపారు కాని ఆంజనేయస్వామి లంకాదహనం చేసివస్తే ఎందుకు చేశావని అడగలేదు. అదే రీతిని ఉద్యమంలో అయా సందర్భాన్నిబట్టి ముందుకు పోవాలని చెప్పారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరెడ్డి ఉద్యమంలో మహిళలు చేసిన శ్రీమతి గాంధి విధానాలను వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి అన్న రీతి పీల్చి చెండాడుతున్నారని ప్రశంసించారు. ఉద్యమం ప్రజలది, ఇందులో చేరనివారు చరిత్రహీనులుఅయిపోతారు అని హెచ్చరించారు.

విద్యార్థి నాయకులు శ్రీ ఎలమంచిలి శివాజీ ప్రసంగిస్తూ, రవుడీయిజం, గూండాయిజం యిమన్నీ కేంద్రం పంపిన సి. ఆర్. పి. లు సమైక్యతావాదులే చేస్తున్నారని అమాయక ప్రజలపై అమానుష చర్యలకు పూనుకుంటున్నారని ఇది యిలా సాగబోదని హెచ్చరించారు.

విజయవాడ ప్రజాపరిషత్ కార్యదర్శి శ్రీ బి. వి. కుటుంబరావు (బివ్వి) కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీయుతులు వై. రాజగోపాలరావు, జొన్నలగడ్డ రామలింగయ్య, డా. ఎం. డి. రామారావు, శ్రీ భగవాన్‌దాస్, యలమంచిలి చంద్రశేఖర్ ప్రభృతులు ప్రసంగించారు.

శాస్త్రి హెడ్‌మన్‌ల తరుపున శ్రీ ఎం. వి. ఆర్. అప్పారావు చౌదరి మాట్లాడుతూ గ్రామ ముఖసభలు యీ ఉద్యమంలో పన్నులు కిస్తులు నమూలం చేయలేదని వివరించారు.

జనవరి, ఫిబ్రవరి నెలల్లో యింతవరకు ఒక పైసా కిస్తు ఏ గ్రామంలోను ఆంధ్రలో వసూలు కాలేదు అని చెప్పారు.

నిన్న బహిరంగసభకు విరివిగా మహిళలు వేల సంఖ్యలో హాజరైనారు. వేదిక పై ప్రసంగాలు చేస్తున్న నాయకులు సి. ఆర్. పి. అక్రమాలు వివరిస్తున్నప్పుడు వీరిలో కొందరు కంటతడి పెట్టారు. కొందరు మండిపోయి పోయి జైఆంధ్ర అని ఆవేశంలో నినాదాలు చేశారు.

6 వ తేదీన విజయవాడ మేధావుల సభలో డి. ఎం. కె. పార్లమెంటరీపార్టీ ఉప నాయకుడు శ్రీ జి. విశ్వనాథన్ ప్రసంగించారు.

విద్యుత్ సప్లయి మెరుగుదలకు కృషి: శ్రీ సరీన్ హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7 : ఫిబ్రవరి 15 వ తేదీలోగా కొత్తగూడెం, రామగుండం థర్మల్ విద్యుత్ ఉత్పాదన కేంద్రాలలో మరమ్మతులు పూర్తి చేసి, విద్యుత్ ఉత్పత్తిని యథాస్థితికి పునరుద్ధరించడానికి తీవ్రచర్యలు తీసుకుంటున్నట్లు గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నిన్న సాయంత్రం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో మూడు విభాగాలు, రామగుండం కేంద్రంలో ఒక విభాగంతెబ్బతినడంవల్ల ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలోను, ముఖ్యంగా జంటనగరాలలోను విద్యుత్ సరఫరాలో సంక్షోభం ఏర్పడింది. కొత్తగూడెం థర్మల్ కేంద్రంనుండి విజయవాడకు కూడా విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఈ కేంద్రాలలోని విభాగాలు దెబ్బతినడంవల్ల పరిశ్రమలనిర్వహణకుతీవ్ర నిరాశాజనకమైనదిగా పరిణమించి ఉద్యోగులు ఆందోళన చెందారు.

5 వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన విద్యుదుత్పాదన కేంద్రాలు నిర్మించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు పంపించింది.

విజయవాడలో 1000 మెగావాట్ల శక్తి వంతమైన సూపర్ విద్యుత్ కేంద్రాన్ని వెంకటాల్లాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. విజయవాడలో ప్రథమ దశలో 200 మెగావాట్ల శక్తివంతమైన రెండు విభాగాలు నెలకొల్పి, తరువాత వాటి శక్తిని 1000 మెగావాట్లకు పెంచాలని సూచించబడింది.

రామగుండంలో అంతర్రాష్ట్ర విద్యుత్ గ్రిడ్ ఏర్పాటు ప్రతిపాదన కొంతకాలంగా కేంద్రప్రభుత్వ దృష్టిలో ఉన్నది. రామగుండం ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలకు కేంద్రంగా ఉంది. అక్కడ నెయ్యి మెగా వాట్లు థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించి మూడు రాష్ట్రాలు అవసరాలు తీర్చాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది. రామగుండం గోదావరి తీరములో ఉన్నందున పుష్కలంగా నీరులభించడమేగాక, ఆ సమీపంలో బొగ్గు గనులు కూడా ఉన్నాయి.

మహోధృతంగా ఉద్యమం: తెనాలిసభలో జూపూడి ఉద్బోధ

తెనాలి, ఫిబ్రవరి 7 : తెనాలి తాలూకా భారతీయ యువజన సంఘం, ఆంధ్ర పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యాన గుంటూరు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీతల్లం వెంకట బాపారావు అధ్యక్షతన 4 సాయంత్రం బుక్కపట్ట పెద్ద బహిరంగ సభ జరిగింది.

తెనాలి తాలూకా భారతీయ యువజన సంఘం కన్వీనర్ శ్రీ చుండూరు వాగీశ్వరరావు స్వాగతం పలికారు.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షవర్గ సభ్యుడు, శాసన మండలి సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ సరసారావుపేటలో జరిగిన సమావేశంలో నిర్ణయించబడిన కార్యక్రమాన్ని వివరించి, ఈ కార్యక్రమాన్ని మహోధృతంగా అమలు జరపాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేవరకు జన సంఘం కార్యకర్తలు విశ్రమించబోరని, ఈ ప్రత్యేకాంధ్రోద్యమానికి జాతీయ స్థాయిలో అఖిల భారతీయ జనసంఘం చేపట్టిందని ఆయన ప్రకటించగానే సభికులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

ప్రజాస్వామ్య ముసుగు ముక్కలు చేయాలని ప్రయత్నం చేసిన కమ్యూనిస్టులు, అతికీలకమైన పరిపాలన రాష్ట్రాలు — అస్సాంను ఆరు ముక్కలుగాను, పంజాబ్‌ను మూడు ముక్కలుగాను చేసిన ప్రధాని ఆంధ్రులకు సమైక్యాన్ని గురించి పాఠాలు చెప్పబూనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.

కృష్ణకాంగ్రెసు వాది, శాసన మండలిసభ్యుడు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి ప్రసంగిస్తూ ప్రధాని ఇదే విధంగా నియంతృపరి వ్యవహరిస్తే దేశంలో విప్లవ పరిణామాలు సంభవించగలవని హెచ్చరించారు.

గుంటూరు న్యాయవాది ప్రముఖుడు, ఆంధ్ర సంఘర్ష సమితి సభ్యుడు శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు ప్రసంగిస్తూ, కోర్టులో విడాకులు కోరుకున్నభార్య భర్తలను న్యాయమూర్తి బలవంతపు సంసారం చేయమన్నట్లు, ఉభయ ప్రాంతాల ప్రజలను నిర్బంధ సమైక్యంలో కలిపి ఉంచటం ప్రధానికే కాదు మరే శక్తికి సాధ్యం కాదని అన్నారు.

ఆంధ్ర సంఘర్ష సమితి జాయింట్ కన్వీనర్ శ్రీ టి. రామాచార్యులు ప్రసంగిస్తూ, గుంటూరులో పోలీసులు పై కూడా కేంద్ర రిజర్వు పోలీసులు దౌర్జన్యం చేశారని అన్నారు. రాష్ట్రంలోని పోలీసు సిబ్బంది యావత్తు నిరవధిక సమ్మె చేసి ఉద్యమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

రాష్ట్ర జనసంఘం మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి జూపూడి హైమవతి ప్రసంగిస్తూ, హైదరాబాద్‌లో ఉన్న సమైక్యవాదులు యిప్పటికైనా తమ తప్పును గ్రహించి ఉద్యమంలో చేరకపోతే చరిత్రహీనులు కాగలరని హెచ్చరించారు.

స్థానిక న్యాయవాది శ్రీ లక్కరాజు వెంకటసుందరంగ విటలేశ్వరశర్మ, భారతీయ యువజన సంఘం నాయకుడు శ్రీ టి. అనంతాచార్యులు, తాలూకా ఆంధ్ర ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాదినేని వెంకటేశ్వర్లు తెనాలిఆంధ్ర విద్యార్థి సమితి కన్వీనర్ శ్రీ ఈదర కుటుంబరావు, ప్రసంగించారు.

తెనాలి పట్టణ ఆంధ్ర సంఘర్ష సమితి సభ్యుడు శ్రీ తమిరిశ రాజగోపాలాచార్యులు వందన సమర్పణ చేశారు. సభికుల జైఆంధ్ర నినాదాలతో సభాస్థలి మారుమ్రోగింది. సభా స్థలిని జైఆంధ్ర పతాకాలతో, విద్యుద్దీపాలతో రంగు రంగుల దీపాలతో నిర్మించబడిన ఆంధ్ర రాష్ట్ర చిత్రపటంతో అలంకరించారు.

(స్వ. వి)

పెద్దాడరామచంద్రరావు నిరవధిక నిరాహారదీక్ష

జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 7 : ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం జనవరి తొమ్మిదవ తేదీ నుండి నిరవధిక నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ పెద్దాడ రామచంద్రరావు, శ్రీ కనూరి సత్యనారాయణలను ఆంతరంగిక భద్రతా చట్టం కింద జనవరి 28 వ అరెస్టు చేశారు. కొవ్వూరు ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేట్ ఎదుట పోలీసు పరచారు. 15 రోజులపాటు వారిని పోలీసు కస్టడీలోకి రిమాండు చేశారు. వారిని జంగారెడ్డిగూడెం తీసుకువచ్చారు. పోలీసు రక్షణతో వారికి డాక్టర్ జె. బి. ఆర్. ప్రసాదరెడ్డి వద్ద చికిత్స ఏర్పాటుచేశారు. వారు చాల నీరసంగా ఉన్నారు. శ్రీ పెద్దాడ రామచంద్రరావు రాష్ట్ర సాధనకు నిరవధిక నిరాహార దీక్ష సాగించదలచారు.

అమరసేన ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 7 : ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ప్రకాశచంద్ర శతపథి ఆధ్వర్యానమొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితికి అనుబంధంగా "అమరసేన" అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. దీనికి ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. వ్యవస్థాపకులు: శ్రీ పరగమూడి తాతారావు, అధ్యక్షులు: శ్రీ మల్లాది కృష్ణయ్య, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు కావూరి గంగాధరరావు, మొదలి వెంకటేశ్వరరావు, మూకల రామారావు, కార్యదర్శులు: శ్రీ వి. నటరాజు, కుమారి వి. శ్రీదేవి. సహాయ కార్యదర్శి: శ్రీ ఆర్. ఎస్. ఆర్. ఎం. చౌదరి. మరి కొందరు కార్యవర్గ సభ్యులు.

రేపల్లెలో తీవ్రంగా లాఠీ చార్జీ

100 మందికి గాయాలు

రేపల్లె, ఫిబ్రవరి 7: రేపల్లె మున్సిపల్ చైర్మన్ డాక్టరు పైనేని సీతారామయ్య ఇటీవల గుంటూరు వెళ్ళుచుండగా దారిలో నడింపల్లి వద్ద ట్రాఫిక్‌బండ్‌నుచెదరగొట్టుచు రేపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టరు అరెస్టు చేసి రేపల్లె తీసుకురాగా గూడవల్లి, నడింపల్లి, పేటేరు, ఇసుకపల్లి, పరిసర గ్రామముల నుండి వసిలిచ్చిన స్త్రీలు, పిల్లలు, పురుషులు బదువేల మంది రేపల్లె తాలూకా ఆఫీసుగేటు వద్ద శాంతియుతంగా ఆక్రమంగా నిర్బంధించిన వారిని విడుదల చేయాలని పికెటింగు జరిపారు. ఆ రాత్రి 8 గంటలకు డాక్టరు సీతారామయ్యను జెయిల్‌పై విడుదల చేశారు. 8.30లకు ఎవరో రాయి విసిరారని విచక్షణారహితంగా పోలీసులు లాఠీచార్జీ జరిపారు. మరల సి. ఆర్. పి. వారితో కలిసి రోడ్డుపైన వీధులలోను, సందులలోను, ఇండ్లలోను ప్రవేశించి చావబాదారు. లాయరు శ్రీ శివ సుబ్బారావు, డాక్టరు శ్రీ వాసుదేవరావు మొదలగు వారికి దెబ్బలు తగిలినవి. 90సం. ముదుసలులతో సహా స్త్రీలు, పిల్లలకు 100 మందికిదెబ్బలు తగిలాయి. ఈపోలీసు దమనకాండ చర్యను రేపల్లె తాలూకా, రేపల్లె పట్టణ కార్యాచరణ సంఘములవారు గర్హిస్తున్నారు. రేపల్లె బార్ అసోసియేషన్, రేపల్లె బ్రాంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు కలెక్టరుకు పోలీసు చర్యను ఖండిస్తూ టెలిగ్రాములిచ్చారు. పోలీసులు రాత్రి రోడ్డుపై గల బల్బులను పగులగొట్టారు. బడ్డీ కొట్టులను పగులగొట్టి సిగరెట్లు, డబ్బు తస్కరించారని కొట్లవారు గోలపెడుతున్నారు. గుంటూరు నుండి హోంగార్డు పోలీసు సూపరింటెండెంటులెవలిపోలీసుసూపరింటెండెంటులువచ్చి పెద్దలను,డాక్టర్లను లాయర్లను పిలిచి సమావేశం జరిపి ఇక ముందు శాంతి నెలకొనునట్లు చూడవలెనని విజ్ఞప్తి చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరును ఇప్పటినుండి తొలగించిన శాంతి నెలకొనగలదని చెప్పారు. శాంతిని పునరుద్ధరించుటకు తోడ్పడగలమని పెద్దలు చెప్పారు. (స్వ.వి.)

శ్రీకృష్ణా బృందావన్ పాలసరఫరా వర్తక సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 7: ఈ నెల 10వ తేదీన శనివారం శ్రీ కృష్ణా బృందావన్‌పాల సరఫరా వర్తక సంఘం ఆధ్వర్యాన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ఉదయం 10 గంటలకు పి. డబ్ల్యు. డి. మైదానం నుండి సైకిల్ ర్యాలీ బయలుదేరుతుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలనుండి శనివారం సాయంత్రం 6 గంటలవరకు పాలమ్మకం చేయవద్దని సభ్యులను కోరడమైనది.

ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 7 : ప్రత్యేకఆంధ్ర రాష్ట్ర ఉద్యమ సందర్భంగా ఇప్పటివరకు పరిస్థితిని సమీక్షించి భావి కార్యక్రమం నిర్ణయం కోసం ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం సదస్సు తేదీ మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ కాకాని బిల్డర్స్ గిల్డ్ హాలులో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు తెలియజేస్తున్నారు.

ఆంధ్ర పరిస్థితిపై

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం సమీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : కేంద్రమంత్రి వర్గ రాజకీయ వ్యవహారాల సంఘం ఆంధ్రలోని పరిస్థితిని నిన్న సమీక్షించినట్లు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం పునర్నిర్మాణం జరిగిన తరువాత జరిగిన మొదటి సమావేశమిది. దేశీయాంగ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌లు నిన్నటి సమావేశానికి హాజరయారు.

రాష్ట్రపతి పాలన కింద రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం చాలవరకు దుర్వినియోగకాండను అరికట్టగలిగిందని, పరిపాలనా యంత్రాంగం మొత్తంమీద సమర్థవంతంగానే పని చేస్తున్నదని సంఘంవారు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

వేర్పాటు సమస్యపై కేంద్రం ఆరమరికలు లేని మనస్సులో ఉన్నదని స్పష్టం చేయడం జరిగినందున కేంద్రంతో సంప్రతింపులుజరుపడానికి వేర్పాటు నాయకులకు ప్రత్యేకించి కాంగ్రెసు వారికి ఇబ్బంది లేకపోవచ్చునని సంఘం భావిస్తున్నది.

ఎలాంటి ఆంక్షలు లేకుండా చర్చలకు రావాలన్న ఆహ్వానానికి వారి సమాధానం ఢిల్లీకి కొద్ది రోజులలో తెలియజేయగలరని భావిస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో పర్యటించి వచ్చిన పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి అక్కడి పరిస్థితిపై తన అంచనాలను ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాల్ శర్మకు నిన్న తెలియజేశారు.

శ్రీ గిరి తన పర్యటనలో వేర్పాటు నాయకులను కలుసుకున్నారు.

రాష్ట్రంనుంచి వచ్చిన పెక్కుమందిశాసన సభ్యులు నిన్న కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకున్నారు.

8న కృష్ణా, గుంటూరు జిల్లాల మోటారు వాహనాల ఊరేగింపు

గుంటూరు, ఫిబ్రవరి 7 : ఆంధ్రులపై శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం జరుపుతున్న ఘాతుక చర్యలకు నిరసనగా ఈనెల 8 వ తేదీన గుంటూరు, కృష్ణాజిల్లాల మోటారు వాహనాల ఊరేగింపును ఏర్పాటు చేస్తున్నట్లు కాకాని బ్రిగేడ్ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. బాల కోటయ్య, కార్యదర్శి శ్రీ కొమ్మినేని నీతయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ ఉన్నవ తిరుపతి రావు తెలియజేశారు. ఈ ఊరేగింపునకు కనబడిన నకల నడుపాయాలు చేసికొని సహకరించవలసినదిగా వీరు కోరారు.

ఈ ర్యాలీ మచిలీపట్టణంనుండి 8 వ తేదీ ఉదయం 6 గంటలకు బయలుదేరి గుడివాడ జంక్షన్, గన్నవరం, విజయవాడ మీదుగా గుంటూరుమధ్యాహ్నం 1 గంటకుచేరి అచటనుండి సత్తెనపల్లి, గురజాల, మాచర్ల మీదుగా రాత్రికి నాగార్జునసాగర్ చేరి 9 ఉదయం వినుకొండమీదుగా నర్సరావుపేట 12 గంటలకుచేరి అచటనుండి చిలకలూరిపేట, చీరాల, పొన్నూరు, తెనాలి మీదుగా విజయవాడ చేరును.

"కాకాని బ్రిగేడ్" కార్యకర్తలపై దాడి

ఆలపాటి శివాజీ ప్రభృతుల ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 7 : ఆంధ్రరాష్ట్ర 'కాకాని బ్రిగేడ్'' అధ్యక్షులు శ్రీ ఆలపాటి శివాజి, ఆర్గనైజర్లు శ్రీ గొవాడ మల్లిఖార్జునరావు, శ్రీ అబ్దుల్ సమ్మద్‌గార్లు కృష్ణాజిల్లా దివితాలూకా "కాకాని బ్రిగేడ్" కార్యకర్తపై దాడిని ఖండిస్తూ, ఒక ప్రకటన చేశారు.

'నడకుదురువద్ద దివితాలూకా" కాకాని బ్రిగేడ్" కార్యకర్తలు శ్రీ సుదర్శనరావు, శ్రీ సత్యనారాయణలపై సమైక్యవాదులచే జరుపబడిన దాడిని మేము తీవ్రముగా ఖండిస్తున్నాము. దాదాపు 30 మంది గల సమైక్యతావాదులు ఈ రకమైన చర్యకు పాల్పడటము చాలా దుర్మార్గమైన చర్య అని మేము ప్రకటిస్తున్నాము అని కూడా తెల్పారు.

శ్రీరాములు ఉద్ఘాటన

రాష్ట్రం ఏర్పడిన ఆరు నెలల్లో భూసంస్కరణలు

ఏలూరు, ఫిబ్రవరి 7 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన ఆరునెలలలోగా బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరిగేలా తగిన మార్పులతో భూసంస్కరణలు అవసలజరుగడానికి, సంవత్సరానికిలోగా వ్యవసాయం కూలీరేటు పెంచడానికి తీవ్రమైన కృషిచేస్తామని శాసన సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు బహిరంగ సభలో ఇక్కడ వ్యాగానాలు చేశారు. డాక్టరు ధర్మారావు అధ్యక్షత వహించారు.

శ్రీరాములు తమప్రసంగంలో ఉద్యమంఅసరాగా స్వార్థపరులు సాగించే ధరలు పెరుగుదల అరికట్టండి. ధాన్యం ఎగుమతి కానీయవద్దు అని విజ్ఞప్తి చేశారు. అప్పుడు ఆంధ్ర రాష్ట్రపునర్నిర్మాణంజరుగాలన్నారు. సైన్యం సహాయంతో ప్రజలపై ప్రధాని పోరాటం సాగించటం వల్ల ప్రజలకు, సైన్యానికి మధ్య శత్రుత్వం వస్తుందన్నారు.

సమ్మెచేయని గెజిటెడ్ అధికారులను రానున్నఆంధ్ర ప్రభుత్వం విస్మరించదు అని హెచ్చరించారు.

ఈనెల 10 తరువాత సమైక్య కార్యాచరణ సమితి ఉపసంఘం సమావేశమై అవసరమైతే కొత్త కార్యక్రమం రూపొందిస్తుంది.

అంతవరకు ఇప్పటి కార్యక్రమాన్ని స్థిరచిత్తంతో కొనసాగించాలి. ఫిబ్రవరి ఆఖరులోగా రాష్ట్రం సాధిస్తాం అని చెప్పారు. శ్రీ బూరాడ అప్పారావు శ్రీ కె. శేషగిరిరావు ప్రసంగించారు. మొన్న జరిగిన ఆరెస్టులకు నిరసనగా పట్టణంలో నిన్న వ్యాపార సంస్థలు మూసివేశారు. (స్వ.వి.)

మోపిదేవి పోస్టు ఆఫీసు రికార్డులకు నిప్పు

బందరు, ఫిబ్రవరి 7 : దివి తాలూకా మోపిదేవి పోస్టాఫీసుపై నిన్న 7—30 గంటలకు 20 మంది ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులు దాడిచేసి తాళాలు పగులగొట్టి, రికార్డులు, కొంత పర్సిలరు బయటకు తీసుకువచ్చి తగులబెట్టినట్లు ఇక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

అనవిగడ్డ టెలిఫోన్ ఎక్స్ఛేంజీని ఆ మధ్య ధ్వంసంచేసినందుకు ఎనిమిదిమందిని నిన్న అరెస్టు చేశారు.

విజయవాడలో శ్రీ వెంకయ్య నాయుడు ప్రభృతుల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 7: నిన్నసాయంకాలం ఒకబహిరంగ సభలో ప్రసంగించిన వెంటనే ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకయ్యనాయుడును, పోలీసులు అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారని తెలిసింది.

నిన్న ఉదయం ప్రజానీకానికి నాయకుడైన శ్రీ తల్లం వెంకటసాంబశివరావును, బి. కాం. విద్యార్థి అయిన శ్రీ వాసిరెడ్డి వినోద్ బాబును, శ్రీ వంకమామిడి సాంబశివరావును ఆంతరంగిక భద్రతాచట్టం క్రిందనే అరెస్టు చేశారు. చివరి ఇరువురు ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలని చెప్పబడుతున్నది.

పుస్తకములు

"జై ఆంధ్ర సాహిత్యం"

శ్రీ గీర్వాణి కొండపల్లి శర్మగారి రచనలు

(1) "జై ఆంధ్ర ప్రచార గేయాలు" ప్రచారములకు పనికివచ్చు పెక్కు పాటలు గల పుస్తకము అమ్మకమునకు సిద్ధముగానున్నవి. విడిప్రతి వెల రు. 0—50 సయాపైసలు. పోస్టేజి అదనము. (2) "జై ఆంధ్ర రథం" స్త్రీ పాత్రలేని జాతీయ నాటకం. సిద్ధముగా నున్నది. పుస్తక విక్రేతలకు మంచి కమీషన్ యివ్వబడును. వివరములకు, ఆర్డర్లకు శ్రీ రాధాకృష్ణా బుక్‌షాప్, జగ్గయ్యపేట పోస్టు కృష్ణాజిల్లా. (ఆంధ్ర).

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పాటించండి - శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రమైన దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిణామములకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి అగుతుంది. వికారంలో హెడన్‌సా తో ఉపశమనాన్ని పొందండి. అది నమ్మకమైన అర్శమను మూలశంక చికిత్సనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసను చేస్తున్నారు. హెడన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను తుడదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడన్‌సాలో ఉండే ఆమోఘమైన మందులు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకను మురికిగతజేసి ఆరోగ్యకరమైన టిస్యూ కణజాల వృద్ధిని సహకరిస్తుంది. గమనించండి. మూలశంకకు వికారంలో హెడన్‌సా చికిత్స చేయటంచే మన్నుంతు కష్ట చికిత్స అవసర ముండదు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

Phone 2144 R TEL

వేరుశనగ పండించే వ్యవసాయదారులందరు

చీడలవలన కలిగే నష్టాన్ని ఆపండి.

సారాన్ని పీల్చే పేనుబంకమీ పైరును నిస్సత్తువ చేస్తుంది. దీనినుండి ఎక్కువ కాలం రక్షణ పొందాలంటే అసలైన సిస్టమిక్ క్రిమి సంహారిణి

మెటాసిస్టాక్స్ వాడండి

పేనుబంక ఇతర చీడ పురుగులను నివారించడానికి

పాలిడాల్ పొడి చల్లండి.

లేదా మిశ్రమపు క్రిమి సంహారిణి

మెటాసిడ్ కాంబి పొడి వాడండి

ఎప్పుడునూ మెటాసిస్టాక్స్, పాలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి పొడులను వాటి ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి.

వేరుశనగ పండించే వ్యవసాయదారులు

పొమ్మును పోగొట్టుకోడానికి బయలు కాడండి.

నాణ్యమైన బేయర్ క్రిమి సంహారక మందులు

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

4/202 (760)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226

ఈ నెల 16 నుంచి 19 వరకు తెలంగాణా ఉపాధ్యాయుల సమ్మె

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోరుతూ తెలంగాణా ఉపాధ్యాయులంతా ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు సమ్మె చేస్తారు. ప్రాథమికోపాధ్యాయుల నుంచి కళాశాల అధ్యాపకుల వరకు, గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉపాధ్యాయులంతా ఈ సమ్మెలో పాల్గొంటారు.

మొన్న శుక్రవారం సమావేశమైన తెలంగాణా ఉపాధ్యాయుల కార్యావరణ మండలి ఈనిర్ణయం తీసుకున్నది.

ఫిబ్రవరి 12 న హైదరాబాద్‌లోను తెలంగాణా జిల్లాలముఖ్య పట్టణాలలోను ఒక రోజు నిరాహారదీక్ష శిబిరాలు నిర్వహించా

(మిగతా 4 వ కాలంలో)

ప్రత్యేక రాష్ట్రం కోసం మహిళల తీవ్ర కృషి

—పలువురు ప్రముఖుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, ఫిబ్రవరి 7: గుడ్లవల్లేరు గ్రామం నుండి మహిళలు పూరేగింపు జరిగింది. అంగలూరు, డోకిపర్రు, గురజ మొదలగు గ్రామాల నుండి స్త్రీలు, విద్యార్థినులు పాల్గొన్నారు. తరువాత వేణుగోపాల స్వామిగుడిలో జరిగిన పెద్ద బహిరంగ సభకు శ్రీమతి అడ్డులిల్లి రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు.

శ్రీమతి వి.కోటేశ్వరమ్మ, శ్రీమతి ఎన్.మల్లికాంబ, డా. నలోజిని రామారావు, కె. కృష్ణకుమారి, శ్రీమతి పి. లక్ష్మీబాయమ్మ, ఎన్. మనోహరమ్మదేవి, కుమారి జె. డి. ఎస్. మణి మొదలగువారు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమ లక్ష్యాన్ని వివరించారు. కేంద్ర ప్రభుత్వం మొండివైఖరిని విమర్శించారు. యీ ఉద్యమంలో మహిళలు ప్రముఖ పాత్ర వహించాలని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తీవ్ర కృషి చెయ్యాలని ఉద్బోధించారు.

సైకిళ్ళతో ఊరేగింపు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ గుడ్లవల్లేరులో 500 సైకిళ్లతో పూరేగింపు జరిగింది. విద్యార్థులు, యువకులు అనేక మంది మామిడికోళ్ల, పిళ్ళకోట, కపుతరం, అంగలూరు, గురజ, డోకిపర్రు మొదలగు గ్రామాలకు చెందిన వారు ఈ పూరేగింపులో పాల్గొన్నారు.

ఎన్. జి. వో. లకు సహాయం

సమ్మె చేస్తున్న ఎన్. జి. వో. లకు కొత్త చీటపల్లి గ్రామస్తులు 15 బస్తాల ధాన్యం, శ్రీ అడ్డులిల్లి విశ్వేశ్వరరావు 10 బస్తాలు, శ్రీ ఎ. సూర్యనారాయణ 10 బస్తాలు, శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం 10 బస్తాలు, శ్రీ బి. లోకాభిరామయ్య 2 బస్తాలు శ్రీ పి. విద్యాభూషణరావు, పెదపారుపూడి 2 బస్తాలు సహాయం చేసి తమ వితరణ చూపారు.

వారుకాక న్యూజెల్లనారు 18 బస్తాలు, పెంజండ్ర 25 బస్తాలు, భూషణగుళ్ల 40 బస్తాలు, పెదలింగాల 10 బస్తాలు, శవురికల్వపూడి 13 బస్తాలు, శవురిదింటకుర్రు 20 బస్తాలు, అప్పికళ్ల 34 బస్తాలు, చేటపల్లి 40 బస్తాలు, కొమరవోలు 21 బస్తాలు, లింగవరం గ్రామస్తులు 35 బస్తాలు ధాన్యం యిచ్చి తమ దాతృత్వం ప్రకటించుకున్నారు.

ఆంధ్రసేవ అధ్యక్షుడు శ్రీ కె. హేమాంబరధరరావు ద్వారా రూ 450 —లు, పట్టణంలో వివిధ సంస్థలు, వ్యక్తుల ద్వారా రూ.3478లు వసూలు అయినట్లు తెలిపారు.

కేంద్రం దమన నీతి: గుడివాడ కార్యావరణ సమితి నిరసన

ఆంధ్రలో చెలరేగుతున్న ఉద్యమము నానాటికి తీవ్రతరమగుతున్న సమయములో శ్రీ క్రొత్తరఘురామయ్య కేంద్ర మంత్రి వర్గములో చేరుట సిగ్గుచేటు అయిన పని అని, ఆంధ్రులకు ద్రోహచర్యగా భావిస్తూ గుడివాడ పట్టణ కార్యావరణ సమితి శ్రీ అడ్డులిల్లి వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశము అయి తీర్మానిస్తూ ఖండించింది.

మరో తీర్మానంలో కేంద్ర నాయకులు ఒకవైపున ఆంధ్ర నాయకులను సంప్రదించలకు పిలుస్తానంటూ, మరొకవైపున ప్రత్యేక ఆంధ్రకోరు నాయకులను అరెస్టు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతూ దమననీతిని కొనసాగించుట నిరసించింది.

సమ్మెచేసే పాలప్రాజెక్టు ఉద్యోగులకు సహాయం

శ్రీ కె. దుర్గాప్రసాదరావు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 7: జనవరి 11 వ తేదీ లగాయితు సమ్మె చేస్తున్న పాలప్రాజెక్టు ఉద్యోగులు కార్మికులు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారనీ ముఖ్యంగా కంటింజెంట్ వర్కర్స్ రోజూ వేతనాలపై ఆధారపడేవారు తిండికి గూడా అవస్థపడవలసి వస్తున్నదని అందుచేత వారి సహాయార్థం, పాల ఉత్పత్తిదార్లు, వినియోగదార్లు, ప్రముఖ సంస్థలవారు, విజయవాడ తదితరచోట్ల ప్రజలు నిరాశాలు అందజేయాలని పాలప్రాజెక్టు ఉద్యోగులు, వర్కర్స్ (ఆంధ్రప్రాంతం) సంయుక్త కార్యావరణ మండలి కన్వీనరు శ్రీ కె. దుర్గాప్రసాదరావు ఒక పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రాంతంలోని మిగిలిన పాల ఉత్పత్తి కేంద్రాలలో సిబ్బంది ప్రముఖ సభ్యులు కూడా ఇదేరీతి నిరాశాలు వసూలుచేసి, అక్కడి ఉద్యోగులు కార్మికుల అవసరాలకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేయబడింది. పాలప్రాజెక్టు ఉద్యోగులు ఈ ఆందోళనలో, తమ భవిష్యత్ కార్యక్రమంరూపొందించేందుకు, పాలప్రాజెక్టు ఉద్యోగులు కార్మికుల (ఆంధ్రప్రాంతం) సంయుక్త కార్యావరణ సమితి సభ్యులూ, సారథ్య సంఘం సభ్యులు విజయవాడలో ఈ 8 తేదీ ఉదయం 10 గంటలకు సమావేశం కావాలని కూడా విజ్ఞప్తి చేయబడింది.

10వతేదీనపాలప్రాజెక్టు ఉద్యోగుల ఊరేగింపు

కేంద్ర ప్రభుత్వం ఈనాడు వ్యవసాయరానికి సంప్రతింపులకు పిలుస్తూనే ఆంధ్ర ప్రాంతం నాయకులను ఇష్టంవచ్చినట్లు అరెస్టు చేస్తున్నదనికి నిరసనగా విజయవాడలో పాలప్రాజెక్టు ఉద్యోగులు 10 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు పాలపాడి ఫ్యాక్టరీనుంచి బస్సులుదేరి పట్టణంలో పూరేగింపు జరుపుతారు. ఇందులో పాలప్రాజెక్టు ఉద్యోగులు వర్కర్సు అందరూ పాల్గొనాలని కోరారు. అదే రోజున ఇతర చోట్లలోని పాల ఉత్పత్తి కేంద్రాలలోని పాలప్రాజెక్టు సిబ్బంది తమ తమ స్థలాలలోనే పూరేగింపు నిర్వహించాలనీ, విజయవాడరానవసరం లేదనీ సూచించబడింది.

నాక్ ఔట్ వెంకటలక్ష్మి, పిన్నలీ మైబాబు వయోగ పిక్చర్స్ వద్దాట్
9-2-'73 నుండి 'బెంగుళూరు'లో విడుదల !







గాంధినగర్‌లో జై ఆంధ్ర పతాకం ఆవిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 7: విజయవాడ గాంధినగరంలోని వెల్‌కంహోటల్ సెంటరులో గల కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి పార్కులో నేటి ఉదయం 10 గంటలకు శ్రీ పిన్నింటి శీతారాం అధ్యక్షతన విజయవాడ కాంట్రాక్టర్స్ సంఘం అధ్యక్షులైన శ్రీ పలాది శ్రీనివాసరావుచే జై ఆంధ్ర పతాకము ఆవిష్కరించబడింది. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శిరిపురపు శీతారాం జై ఆంధ్ర బ్యాడ్జిలు స్వీటు పంచారు. అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ రెండు నిముషములు మౌనం పాటించారు. శ్రీ పలాది శ్రీనివాసరావు ప్రసంగిస్తూ 104 రోజులుగా శాంతియుతంగా జరుపుతున్న ప్రత్యేకాంధ్ర పోరాటం త్వరలోనే జయప్రదం కాగలదన్న ఆశను వ్యక్తంచేశారు. శ్రీ పి. సోమరాజు వందన సమర్పణ చేశారు.

అమరసేన విజ్ఞప్తి

ఆంధ్రోద్యమ సందర్భముగా కేంద్ర కార్యావరణ సమితి పిలుపును అనుసరించి రైల్వేస్తంభన కార్యక్రమము జయప్రద మొనర్చుట, ఆర్. ఎం. ఎస్. పని జరుగకుండా స్తంభింప చేయుట పూర్తి అయినదని, కాని ఆఫీసర్లు బలవంతముగా పని చేయించ కోరుచున్నట్లు తెలియుచున్నదనీ, అదిఉద్యమమునకు విరుద్ధము కాబట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెంటనేకార్యాలయములబంద్ చేయింప నలసినదిగా అమరసేన కార్యదర్శి కుమారి వి. శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.

(3 వ కాలం తరువాయి)

లవి కూడా ఈ మండలి నిర్ణయించింది.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందరరావు తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జయశంకర్ ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జనార్దనరావు, తెలంగాణా ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. శ్రీధరస్వామి, తెలంగాణా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. అన్సారీ తెలంగాణా గ్రేడ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుబ్బారాయుడు కార్యాచరణ మండలి నిర్ణయాన్ని ప్రకటించి, సమ్మెను విజయవంతం చేయవలసిందిగా విజప్తి చేశారు.